




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 21 మార్చి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 149

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహళ. సప్తమి రా.11.50, జ్యేష్ఠ రా.9.40, వర్జ్యం తె.6.12 నుంచి
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.39 నుంచి 9.26 వరకు తిరిగి మ.12.34 నుంచి 1.21 వరకు

## నక్సల్స్ రహిత భారత్



● ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్లపై అమిత్ షా స్పందన ● ఈ ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయం ● జనజీవన స్రవంతిలో మావోలు కలవాల్సిందే



ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో 22 మావోయిస్టులు మృతి చెందిన ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది.

## ఇదే లాస్ట్ ఛాన్స్

● హమాస్‌కు ఇజ్రాయెల్ వార్నింగ్! ● గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు ● దాడులలో మరో 70 మంది పైగా మృతి!


6లో

ఇజ్రాయెల్ దాడులతో గాజాపట్టి మళ్లీ దద్దరిల్లుతోంది. రెండ్రోజులక్రితం దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయెల్ సైన్యం వాటిని మరింత విస్తరించింది. మళ్లీ భూతల దాడులు మొదలుపెట్టింది. మంగళవారం 400 మందికిపైగా చనిపోగా తాజాగా మరో 70మంది మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. బందీల విడుదలకు హమాస్ నిరాకరించినందునే మళ్లీ దాడులు జరుపుతున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ దాడులను తీవ్రమైన ఉల్లంఘనగా పేర్కొన్న హమాస్ ఇది బందీల ప్రాణాలను ప్రమాదంలోకి పడేస్తుందని హెచ్చరించింది.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

### 30 ఏళ్ల నిరీక్షణను నిజం చేశాం

● ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం కోసమే వర్గీకరణ ● వర్గీకరణపై అపోహలు అవసరం లేదు, ఏ ఒక్కరికీ నష్టం జరగదు ● ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణ ● 2026 జనాభా గణన తర్వాత జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు ● ఎస్సీల హక్కులు, గౌరవాన్ని కాపాడటానికి మొదటి నుంచి కట్టుబడి పని చేశాం ● అంటరానితనంపై అప్పట్లోనే జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం ● 42 సిఫారసులు ఆమోదించి, 25 జీవోలు తీసుకొచ్చాం ● ఎస్సీలపై వివక్ష అంశాన్ని ప్రస్తావించి సభలో ఉద్వేగానికి గురైన సీఎం చంద్రబాబు నాయుడు

ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఆ మాటను నిలబెట్టు కున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ చేశామని తెలిపారు. 1995లో తాను మొదట ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సుధీర్ఘ కాలం పాటు సాగిన వర్గీకరణ అంశం మళ్లీ తన హయాంలోనే సాకారం చేయడం సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై శాసన సభలో గురువారం సీఎం ప్రసంగించారు.


2లో

## నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు

● రైల్వే కోడూరు నియోజకవర్గంలో వరస జాబ్ మేళాలు ● హర్షం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు... ● బాబు,లోకేష్ స్ఫూర్తి తో ముందుకు అంటున్న నరసింహ ప్రసాద్

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

● భారీ లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ ● 899 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్ ● 283 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● ప్రధాన రంగాల షేర్ల విలువలో ఒక శాతం వృద్ధి

## యూఎస్ విద్యాశాఖ మూసివేత


6లో

● ఆ దిశగా అడుగులు వేస్తున్న ట్రంప్ ● నేడో రేపో ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి ప్రభుత్వ వ్యయం తగ్గింపుపై దృష్టిపెట్టారు. అందులోభాగంగా విద్యాశాఖలో భారీగా ఉద్యోగాల కోతలు పెడుతోన్న ఆయన.. ప్రస్తుతం దానిని మూసివేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జగన్ ఏపీ సద్దాం



● నలుగురి కోసం రూ.700 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించారు ● ప్రధాన మంత్రికి కూడా ఇంత భవనం లేదు

వైసీపీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారు.. 30 ఏళ్ల పాటు పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ టీడీపీ నాయకుడు, మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు.

## అందమైన లొకేషన్లు ఉన్నాయి


3లో

● భారీ స్థాయిలో రాయితీలు ఇస్తాం ● సింగిల్ విండో ద్వారా వెంటనే అనుమతిస్తాం ● అసెంబ్లీలో సినీ పరిశ్రమపై ప్రశ్నోత్తరాలు ● చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ● వివరాలు వెల్లడించిన మంత్రి దుర్గేష్

## ఏప్రిల్ 30న లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం

● ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ● భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం జరగనుందని.. సంబంధిత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్లాట్ల ప్రకారం దర్శనాలకు అనుమతించాలని, ఇతర కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.


3లో

## వేసవి నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోండి

### మంచినీరు, విద్యుత్ సరఫరా నిరంతరం జరిగేలా చూడండి : సీఎస్ ఆదేశాలు


3లో

ఎండలు రోజురోజుకీ పెరుగుతున్న క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు ఎలాంటి రక్షణ లేకుండా వెళ్లవద్దని సిఎస్ విజయానంద్ ప్రజలకు సూచించారు.ఎండా కాలంలో సాధారణంగా నమోదయ్యే ఉష్ణోగ్రతల కంటే 4 నుంచి 5.4 డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా నమోదైతే ఆ పరిస్థితులను హీట్ వేవ్ అంటారని కొన్నిసార్లు అది 6.4 డిగ్రీల సెల్సియస్ కంటే అధికంగా ఉంటే దానిని తీవ్రమైన హీట్ వేవ్ అంటారని పేర్కొన్నారు.ఎక్కువ ఎండలో తిరిగి వడదెబ్బ తగిలితే శరీరంలో నియంత్రణ వ్యవస్థ దెబ్బతింటుందని,దాని వల్ల శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారని డాక్టర్లు తెలియ జేస్తున్నారని అన్నారు.

## అంతా ఇంతే!



అలా అంటే మైనారిటీలు దూరమవుతారేమో సార్

## డ్రగ్స్ మహమ్మారిపై కఠిన చర్యలు

● హోం మంత్రి సారధ్యంలో చెండాడుతున్న ఈగల్ టీం ● నిరుద్యోగంతో డ్రగ్స్ అలవాటు ● గత ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం ● ఆలోచన కలిగిస్తున్న డార్క్ డీల్స్ సినిమా ● హోమ్‌మంత్రి సారధ్యంలో చెండాడుతున్న ఈగల్ టీం నిరుద్యోగంతో డ్రగ్స్ అలవాటు గత ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం ● ఆలోచన కలిగిస్తున్న డార్క్ డీల్స్ సినిమా ● కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

డ్రగ్స్ మహమ్మారిపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ముఖ్యంగా రాష్ట్ర హోంమంత్రి అనిత సారధ్యంలో ఈగల్ టీం ఈ విషయంలో చెండాడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ పూర్తిగా విస్మరించిందని, పిల్లవాడిని కూడా డ్రగ్స్ కు అలవాటు చేసిందని మండిపడ్డారు. గురువారం విజయవాడలో సమీరా ఫిలిమ్స్ నిర్మించిన డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు.


2లో

## విజయవాడ, విశాఖ మెట్రోలకు కేంద్రం నిధులు


2లో

● ఆంధ్రప్రదేశ్‌కు ఒకేసారి రెండు మెట్రో ప్రాజెక్టులు రానున్నాయి ● ఒకటి విజయవాడ మెట్రో కాగా రెండవది విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు

## సీఐడీ కస్టడికి వల్లభనేని వంశీ

### మూడు రోజులపాటు విచారణ

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి మరో షాక్ తగిలింది. వంశీని మూడు రోజుల పాటు సీఐడీ కస్టడీకి ఇస్తూ విజయవాడ సీఐడీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.


2లో

## వైపీసీ వాళ్లు దొంగల్లా సభకు వస్తున్నారు

● వైసీపీ సభ్యులు ప్రశ్నలు అడుగుతున్నారు ● ప్రభుత్వం సమాధానాలు చెప్పే సమయంలో వారుండటం లేదు ● సభకు వస్తున్నట్టు సంతకాలు చేస్తున్నారే కానీ లోపలికి రావడం లేదు ● స్పీకర్ అయ్యన్న


2లో



# దొంగల్లా సభకు వస్తున్నారు- స్పీకర్ అయ్యన్న పాత్రుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ లో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిష్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాధ రెడ్డి, విశ్వేశరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్టు తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ప్రశ్నలు అడిగి కొంతమంది సభ్యులు సభలో లేకుండా వెళ్లిపోతున్నారని, దీని వలన అసలు ప్రశ్నలు అడగాల్సిన సభ్యులు అవకాశం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదన్నారు.

# మాట నిలబెట్టుకుంటున్నాం

● ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం కోసమే వర్గీకరణ ● 30 ఏళ్ల నిరీక్షణను నిజం చేశాం ● వర్గీకరణపై అపోహలు అవసరం లేదు, ఏ ఒక్కరికీ నష్టం జరగదు ● ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణ ● 2026 జనాభా గణన తర్వాత జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు ● ఎస్సీల హక్కులు, గౌరవాన్ని కాపాడటానికి మొదటి నుంచి కట్టుబడి పని చేశాం ● అంటరానితనంపై అప్పట్లోనే జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం ● 42 సిఫారసులు ఆమోదించి, 25 జీవోలు తీసుకొచ్చాం ● ఎస్సీలపై వివక్ష అంశాన్ని ప్రస్తావించి సభలో ఉద్వేగానికి గురైన సీఎం చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఆ మాటను నిలబెట్టు కున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ చేశామని తెలిపారు. 1995లో తాను మొదట ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సుధీర్ఘ కాలం పాటు సాగిన వర్గీకరణ అంశం మళ్లీ తన హయాంలోనే సాకారం చేయడం సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై శాసన సభలో గురువారం సీఎం ప్రసంగించారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్ గా అమలు చేయాలని నిర్ణయించామని, 2026 జనాభా గణన తర్వాత వర్గీకరణను జిల్లా యూనిట్‌గా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని వివరించారు. బడుగు, బలహీన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకువచ్చే ఒదుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**మాదిగ దండోరా పేరుతో మందకృష్ణ పోరాడారు**

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా అసమానతలపై పోరాడాల్సి రావడం బాధాకరం. నేటికీ కొందరు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. మాదిగలకు అన్యాయం జరిగిందని, మాదిగ పేరు చెప్పేందుకు కూడా కొందరు వెనకాడుతున్నారనే ఉద్దేశంతో మాదిగ దండోరా అనే ఆర్గనైజేషన్ పెట్టి మందకృష్ణ పెద్ద ఉద్యమం చేశారు. నేను వారి సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. వారు డిమాండ్లు సమంజసమని భావించి 10.09.1996లో జస్టిస్ రామచంద్రరావు కమిషన్ వేశాం. ఈ కమిషన్ రాష్ట్రమంతా తిరిగి అధ్యయనం చేసి 28.05.1997న నివేదిక ఇచ్చింది. సమాజంలో అసమానతలు తొలగి, పేదరికం లేని సమాజం లక్ష్యంగా 1997, జూన్ 6న ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరిస్తూ ఉత్వర్వులు ఇచ్చాం. నవంబర్ 30, 1999న నాటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ఆమోదంతో వర్గీకరణ అమల్లోకి వచ్చింది. దీంతో మాదిగలు, ఉప కులాలకు 22 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చాయి. అయితే వర్గీకరణ అంశం కోర్టుకు వెళ్లడంతో వర్గీకరణ చేసే అధికారం ఒక్క పార్లమెంటుకే ఉందని 2004, నవబంర్ 5న సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో నాటి కేంద్ర ప్రభుత్వం వేసిన ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ అమలైన 2000-2004 మధ్య మంచి ఫలితాలు వచ్చాయని స్పష్టం చేసింది. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఆగస్టులో సుప్రీం తీర్పు ఇచ్చింది. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో కూడి ధర్మాసనం తీర్పును వెలువరించింది.

**నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా**

30 ఏళ్ల క్రితం ఎస్సీ వర్గీకరణకు నేను కమిటీ వేశాను. నాటి నుంచి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేంత వరకూ ఈ సుధీర్ఘ ప్రయాణంలో నేను భాగస్వామిని కావడం అరుదైన అవకాశంగా, నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. సామాజిక న్యాయం కోసం నేను చేసిన ఆలోచన సబబు అని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ద్వారా స్పష్టమైంది. ఎన్టీఆర్ సామాజిక న్యాయం కోసం అనునిత్యం తపించారు. దేశంలోనే మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీలకు శాశ్వత గృహాలు నిర్మించిన వ్యక్తి ఎన్టీఆర్. దేశంలో మొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకునేందుకు సోషల్ వెల్ఫేర్ స్కూలు పెట్టింది కూడా ఎన్టీఆరే. నాడు ముఖ్యమంత్రిగా ఎస్సీల పట్ల వివక్షను నేను స్వయంగా చూశాను. ఆ రోజుల్లో తెలంగాణలో అయితే బాన్చత్ నీ కాళ్లు మొక్కుతా అనేవారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు నాకు చాలా సమయం పట్టింది. ఆనాడు బోర్లు, బావుల దగ్గర నీరు తీసుకునేందుకు ఎస్సీలను రానిచ్చేవారు కాదు. వారు చెప్పులు లేకుండా ఊర్లో తిరగాలి. టీ స్టాల్ దగ్గర గ్లాస్ లు వేరే పెట్టేవారు. ఇవన్నీ చూశాక నేను జస్టిస్ పున్నయ్య కమిషన్ వేయగా బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చిత్తశుద్ధితో పనిచేశారు. రాష్ట్రంలో కుల వివక్ష ఉండకూడదనే ఉద్దేశంతో 25 మెమోలు, జీవోలు ఇచ్చాను.

**కుల వివక్షపై యుద్ధం చేశాం**

టీడీపీ ఆవిర్భావం నుంచి కుల వివక్షతపై యుద్ధం చేసింది. గిరిజన భూములు గిరిజనులకే చెందాలని చట్టాన్ని తెచ్చి అమలు చేశాం. 694 జీవో ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీల సమస్య పరిష్కార కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. అధికారులంతా వారానికోసారి గ్రామానికి వెళ్లేలా ఆదేశాలిచ్చాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అంటరానితనం నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. అంటరానితనంపై పోరాడే వారికి జిల్లాస్థాయిలో 5 మందికి రూ.10 వేల నగదుతో అవార్డులు, రాష్ట్రస్థాయిలో రూ.25 వేల నగదుతో ప్రోత్సాహకాలు అందించాం. ఎస్సీ మహిళలపై అత్యాచారాలు జరిగితే కలెక్టర్, ఎస్పీలు 24 గంటల్లో వెళ్లి చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చాం. ఎస్సీ అట్రాసిటీస్‌పై ప్రత్యేక కోర్టులు పెట్టాం. ప్రభుత్వ వ్యయంతో న్యాయవాదులను నియమించాం. సామాజిక సమానత్వంపై క్యాంపులు పెట్టి చైతన్యం తెచ్చాం. రాష్ట్ర స్థాయిలో నోడల్ ఆఫీసర్‌ని నియమించాం. ప్రతి నెలా 30వ తేదీన ప్రతి గ్రామంలో పౌరహక్కుల ఉత్సవాలు జరిపాం.

**సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం**

మొదటిసారిగా దళితుణ్ణి లోక్ సభ స్పీకర్ ని చేసిన ఘనత తెలుగుదేశానిదే. ఎస్సీ బిడ్డ బాలయోగి స్పీకర్‌గా బ్రహ్మాండంగా రాణించి దేశాన్ని మెప్పించాడు. 1999లో దళిత మహిళ ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ ని చేసిన ఘనత కూడా తెలుగుదేశానికే దక్కింది. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీ గా నియమించాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా ఉన్నప్పుడే బి.ఆర్. అంబేద్కర్ కి భారతరత్న వచ్చింది. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అంబేద్కర్ ఫోటో పార్లమెంటులో పెట్టారు. నేను యునైటడ్ ఫ్రంట్ కన్వీనర్ గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన కే. ఎల్ .నారాయణన్ రాష్ట్రపతిని చేశాం. నాటి ప్రధాని వాజ్ పేయి సహకారంతో అబ్దుల్ కలామ్ ని రాష్ట్రపతిని చేయడంలోనూ టీడీపీ పాత్ర ఉన్నందుకు గర్వంగా ఉంది. షెడ్యూల్ కులానికి చెందిన రామ్ నాథ్ కోవింద్, గిరిజన మహిళ ముర్ముని ప్రధాని మోదీ రాష్ట్రపతులుగా నిలబెట్టారు. వీటన్నింటిలో నేనూ భాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉంది. అందరికీ సామాజిక న్యాయం చేసేందుకు ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంది.

**గత ప్రభుత్వం అన్యాయం చేసింది**

గత ప్రభుత్వం ఐదేళ్లలో వెనుకబడిన కులాలకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. వారి సంక్షేమం పట్టించుకోలేదు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీల కోసం రూ.804 కోట్ల ఔట్‌లేతో రూ.240 కోట్ల ప్రభుత్వ గ్రాంట్ తో ఆదుకుంది. ఎస్సీ, ఎస్టీలకు 2014 -19 మధ్య సబ్ ప్లాన్ నిధులు అందించాం. మాల, మాదిక సామాజిక వర్గాలకు జనాభా దామాషా ప్రకారం ఆర్థిక వనరులు కేటాయించాం. మేము చేసిన ఎస్సీ వర్గీకరణ వల్ల 22 వేల మందికి లబ్ధి చేకూరింది.

# వ్యవసాయం వంటి రంగాల్లో సాంకేతిక సహకారం అందిస్తాం

## చంద్రబాబు ట్వీట్‌కు స్పందించిన గేట్స్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ంతో కుదుర్చు కున్న ఒప్పందాలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అపర కుబేరుడు బిల్ గేట్స్ స్పందించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ను కలవడం, అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని బిల్ గేట్స్ చెప్పారు. బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ ఇండియా ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగిందని.. వైద్యం, విద్య, వ్యవసాయ రంగాల్లో ఎంఓయూ చేసుకున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు తమ సహకారం ఎప్పుడూ కొనసాగిస్తామని గేట్స్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒప్పందాల సమయంలో జరిగిన సమావేశాలపై చంద్రబాబు చేసిన ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ బిల్ గేట్స్ రీట్వీట్ చేశారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, బిల్ గేట్స్ మధ్య ఢిల్లీలో బుధవారం కీలక భేటీ జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీలక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఆరోగ్య సంరక్షణ, మెడికల్ టెక్నాలజీ, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ వినియోగం పెంపొందించే విషయంలో సహకరిస్తానని బిల్ గేట్స్ హామీ ఇచ్చారు. అలాగే కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపైనా ఉమ్మడి కార్యాచరణ ప్రారంభించాలని నిన్న జరిగిన భేటీలో నిర్ణయించారు. దాదాపు గంట సేపు కీలక అంశాలపై చర్చించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఎంఓయూపై సంతకాలు చేశాయి. ఈ భేటీని ప్రస్తావిస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేయగా.. తాజాగా బిల్స్ గేట్స్ సైతం రీట్వీట్ చేశారు.



# డ్రగ్స్ మహమ్మారిపై కఠిన చర్యలు

● హోం మంత్రి సారధ్యంలో చెండాడుతున్న ఈగల్ టీం ● నిరుద్యోగంతో డ్రగ్స్ అలవాటు ● గత ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం ● ఆలోచన కలిగిస్తున్న డార్క్ డీల్స్ సినిమా ● డ్రగ్స్ మహమ్మారిపై ప్రభుత్వం కఠిన చర్యలు ● కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



ఎ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డ్రగ్స్ మహమ్మారిపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ముఖ్యంగా రాష్ట్ర హోంమంత్రి అనిత సారధ్యంలో ఈగల్ టీం ఈ విషయంలో చెండాడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ పూర్తిగా విస్మరించిందని, పిల్లవాడిని కూడా డ్రగ్స్ కు అలవాటు చేసిందని మండిపడ్డారు. గురువారం విజయవాడలో సమీరా ఫిలిమ్స్ నిర్మించిన డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. చిత్ర నిర్మాత కసునూరి మౌలాలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ ని నియంత్రించడంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని , జగన్మోహన్ రెడ్డి పూర్తి విఫలమయ్యాడని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమైందనీ, ఫలితంగా నిరుద్యోగులు చీడ అలవాట్లకు బానిసలుగా మారారని, మత్తు మార్గాలు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం ఈ నేపథ్యంలోమా ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో హోంమంత్రి అనిత డ్రగ్స్ పై నిరంతరం పోరాడుతున్నారని ఆమె నేతృత్వంలో పోలీస్ శాఖ ఈగల్ అనే టీం ఏర్పాటు చేసి ఏ మూలాన డ్రగ్స్ ఉన్న పట్టుకునే విధంగా చర్యలు చేపడుతున్నారని చెబుతూ.. ఆమె పనితీరు అమోఘమని మంత్రి కొనియాడారు. డార్క్ డీల్స్ వంటి సినిమాలు వల్ల యువత లో చైతన్యం పెరిగి డ్రగ్స్ బారిన పడకుండా ఉంటారని, ఈ చిత్రం యువతలో ఆలోచనకు దారి తీసే విధంగా ఉందని చెప్పారు. యువతలో చైతన్యం స్ఫూర్తి కలిగించే ఇలాంటి సినిమాలు రానున్న రోజుల్లో ఎన్నో రావాలని కోరుతూ ఈ చిత్రం నిర్మించిన చిత్ర యూనిట్ ని మంత్రి వాసంశెట్టి అభినందించారు. అలాగే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చెడు దారిలో నడుస్తున్న యువతను సక్రమంగా తమ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు
ఇందుకుగాను ఉపాధి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించి ఎక్కడికి అక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత కసునూరి మౌలాలి మాట్లాడుతూ యువత ఎంతోమంది మత్తుకి బానిస అవుతున్నారన్నారు. యువతి యువకులు వాళ్ళ జీవితాలను ఈ డ్రగ్స్ వల్ల నాశనం చేసుకుంటున్నారని, అలాంటి వారిలో ఎంతో కొంత మార్పు తీసుకురావడానికి ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. మరి మంత్రి ఎంతో బిజీగా ఉన్నా కూడా మా కోసం సమయాన్ని కేటాయించి ట్రైలర్ విడుదల చేసినందుకు డార్క్ డిల్ స్టీమ్ తరవున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంతో ఓపికతో మా ట్రైలర్ ని వీక్షించి చాలా బాగుందని మెచ్చుకున్నారన్నారు. మా టీం కి సమయం కేటాయించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ తేజస్విని, ఆశ ,ఉమా, ఏడుకొండలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.భుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ముఖ్యంగా రాష్ట్ర హోంమంత్రి అనిత సారధ్యంలో ఈగల్ టీం ఈ విషయంలో చెండాడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ పూర్తిగా విస్మరించిందని, పిల్లవాడిని కూడా డ్రగ్స్ కు అలవాటు చేసిందని మండిపడ్డారు. గురువారం విజయవాడలో సమీరా ఫిలిమ్స్ నిర్మించిన డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. చిత్ర నిర్మాత కసునూరి మౌలాలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ ని నియంత్రించడంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని , జగన్మోహన్ రెడ్డి పూర్తి విఫలమయ్యాడని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమైందనీ, ఫలితంగా నిరుద్యోగులు చీడ అలవాట్లకు బానిసలుగా మారారని, మత్తు మార్గాలు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం ఈ నేపథ్యంలోమా ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో హోంమంత్రి అనిత డ్రగ్స్ పై నిరంతరం పోరాడుతున్నారని ఆమె నేతృత్వంలో పోలీస్ శాఖ ఈగల్ అనే టీం ఏర్పాటు చేసి ఏ మూలాన డ్రగ్స్ ఉన్న పట్టుకునే విధంగా చర్యలు చేపడుతున్నారని చెబుతూ.. ఆమె పనితీరు అమోఘమని మంత్రి కొనియాడారు. డార్క్ డీల్స్ వంటి సినిమాలు వల్ల యువత లో చైతన్యం పెరిగి డ్రగ్స్ బారిన పడకుండా ఉంటారని, ఈ చిత్రం యువతలో ఆలోచనకు దారి తీసే విధంగా ఉందని చెప్పారు. యువతలో చైతన్యం స్ఫూర్తి కలిగించే ఇలాంటి సినిమాలు రానున్న రోజుల్లో ఎన్నో రావాలని కోరుతూ ఈ చిత్రం నిర్మించిన చిత్ర యూనిట్ ని మంత్రి వాసంశెట్టి అభినందించారు. అలాగే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చెడు దారిలో నడుస్తున్న యువతను సక్రమంగా తమ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు
ఇందుకుగాను ఉపాధి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించి ఎక్కడికి అక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత కసునూరి మౌలాలి మాట్లాడుతూ యువత ఎంతోమంది మత్తుకి బానిస అవుతున్నారన్నారు. యువతి యువకులు వాళ్ళ జీవితాలను ఈ డ్రగ్స్ వల్ల నాశనం చేసుకుంటున్నారని, అలాంటి వారిలో ఎంతో కొంత మార్పు తీసుకురావడానికి ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. మరి మంత్రి ఎంతో బిజీగా ఉన్నా కూడా మా కోసం సమయాన్ని కేటాయించి ట్రైలర్ విడుదల చేసినందుకు డార్క్ డిల్ స్టీమ్ తరవున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంతో ఓపికతో మా ట్రైలర్ ని వీక్షించి చాలా బాగుందని మెచ్చుకున్నారన్నారు. మా టీం కి సమయం కేటాయించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ తేజస్విని, ఆశ ,ఉమా, ఏడుకొండలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మిడియాను కట్టడి చేయాల్సిందే : హైకోర్టు

● సోషల్ పోస్టులు సైబర్ క్రైమ్ కిందకు వస్తాయా?.. వాదనలు వినిపించండి.. పీపీకి ఆదేశం ● భార్గవ్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి ప్రోద్బలంతోనే పోస్టులు.. వైసీపీ సోషల్ మీడియాలో వాళ్లే కీలకం ● ప్రత్యర్థుల ప్రతిష్ఠను దిగజార్చేలా ప్రణాళికాబద్ధంగా ఆ పోస్టులను వ్యాప్తి చేశారు ● మార్ఫింగ్ ఫొటోలతో మహిళల గౌరవ మర్యాదలకు భంగం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాజిక మాధ్యమాల్లో పిటిషనర్లు పెట్టిన పోస్టులు అసభ్యకరమైనవేనని, ఈ విషయంలో రెండో ఆలోచనే లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. అసభ్యకర పదజాలంతో ఎదుటివారి గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలించేగేలా పెట్టే పోస్టులను కట్టడి చేయాల్సిందేనని వ్యాఖ్యానించింది. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులను నిరోధించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని ప్రాసిక్యూషన్‌ను ఆదేశించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై అసభ్యకర, అనుచిత పోస్టులు పెట్టేలా వైసీపీ కార్యకర్తలను, సానుభూతి పరులను ప్రోత్సహించారనే ఆరోపణలతో వైసీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవ్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, మరికొందరు నిందితులపై వివిధ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని నిందితులు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వాజ్యాలపై విచారణ సందర్భంగా ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. వ్యవస్థీకృత నేరం(బీఎన్‌ఎస్ సెక్షన్-111)లో కిడ్నాపింగ్, దోపిడీ, భూ ఆక్రమణలు, ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్ తదితర తీవ్ర నేరాల గురించి ప్రస్తావించారని గుర్తుచేసింది. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు సైబర్ క్రైమ్‌తో ఎలా సమానమవుతాయో చెప్పాలని పీపీని హైకోర్టు ఆదేశించింది. నిందితులపై వ్యవస్థీకృతనేరం కింద కేసు నమోదుచేయడంపై వాదనలు వినిపించాలని పీపీకి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత నేరం (బీఎన్‌ఎస్ సెక్షన్-111) కింద కేసు నమోదు చేసేందుకు నిందితుడిపై అదే తరహా కేసుల్లో 2 చార్జిషీట్లు నమోదై ఉండాలన్న వాదన సరికాదని, అలాంటి నిబంధన చట్టంలో ఎక్కడా లేదని, ఇది దేశంలోని వివిధ కోర్టుల అభిప్రాయం మాత్రమేనని తేల్చిచెప్పింది. ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. విచారణను 26కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఉత్తర్వులు ఇచ్చారు. అంతకుముందు పీపీ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ... పిటిషనర్లు అసభ్యకర పోస్టులు సృష్టించి, ప్రత్యర్థుల ప్రతిష్ఠను దిగజార్చేలా వాటిని ప్రణాళికాబద్ధంగా సోషల్ మీడియాలో వ్యాప్తి చేశారని తెలిపారు.

# జగన్ ఏపీ సద్దాం : లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీసీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారు.. 30 ఏళ్ల పాటు పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ టీడీపీ నాయకుడు, మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శిశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారు అని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శిశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది అని తెలిపారు. వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరు అని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

# సీఐడీ కస్టడికి వల్లభనేని వంశీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి మరో షాక్ తగిలింది. వంశీని మూడు రోజుల పాటు సీఐడీ కస్టడీకి ఇస్తూ విజయవాడ సీఐడీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సీఐడీ కస్టడీకి వంశీని ఇస్తూ కోర్టు ఆదేశించింది. వంశీని పది రోజుల పాటు కస్టడీ కోరుతూ విజయవాడ సీఐడీ కోర్టులో సీఐడీ అధికారులు పిటిషన్ వేశారు. గురువారం విచారణకు రాగా.. ఇరు వర్గాల న్యాయవాదులు వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ వాదనతో ఏకీభవించిన కోర్టు.. వంశీని మూడు రోజుల పాటు సీఐడీ కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా.. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కార్లు, ఫర్నీచర్ దగ్ధం చేసిన ఘటనపై వంశీపై కేసు నమోదు అయ్యింది. వంశీ కనుసన్నల్లోనే దాడి వ్యవహారం మొత్తం నడిచినట్లు తెలుస్తోంది. అప్పట్లో గన్నవరం ఎమ్మెల్యేగా వంశీ ఉండగా.. ఆయన ఆదేశాలు లేనిదే అనునాయులు ఇలా దాడులకు పాల్పడే అవకాశం లేదని పోలీసులు భావించారు. దీనికి సంబంధించి సీఐడీ అధికారులు వివిధ రూపాల్లో సాంకేతిపరమైన ఆధారాలను సేకరించారు. వీటన్నింటినీ కోర్టులో సబ్మిట్ చేశారు సీఐడీ అధికారులు. వంశీని కస్టడీకి ఇవ్వాలని కోరారు. అయితే వంశీ న్యాయవాదులు కూడా.. ఈ కేసులో 72వ నిందితుడిగా ఉన్న వంశీని కస్టడీకి అవసరం లేదని, అతని పాత్ర లేదని వాదించారు. అయితే వంశీ ఎమ్మెల్యేగా ఉన్న నేపథ్యంలో ఆయన ఆదేశాలు లేకుండా అక్కడ ఏదీ జరిగే అవకాశం లేదని ప్రాసిక్యూషన్ వాదించింది. దీంతో ప్రాసిక్యూషన్ వాదనలతో కోర్టు ఏకీభవించింది. మూడు రోజుల పాటు వంశీని సీఐడీ కస్టడీకి ఇచ్చేందుకు అంగీకరించింది. అయితే దీనికి సంబంధించి ఆర్డర్ కాపీ సాయంత్రం వెలువరిస్తామని న్యాయమూర్తి చెప్పారు. వంశీని ఎన్ని గంటల నుంచి ఎన్ని గంటల వరకు విచారించే అవకాశం ఉంది అనే అంశాలపై ఈరోజు సాయంత్రానికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే సత్యవర్ధన్ కేసులో వంశీని పోలీసులు మూడు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించిన విషయం తెలిసిందే.

# పాస్టర్ల వేతనాలకు రూ.12.82 కోట్లు విడుదల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం ఈ మేరకు అమరావతిలో ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ. 5000 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది మే నెల నుంచి పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే గత నెలలో రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ను పూర్తి చేసి రూ. 45 కోట్లు చెల్లించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు.మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడం జరిగిందని మంత్రి విమర్శించారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉంటున్న ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాల నిర్మించనున్నామని మంత్రి సవిత తెలిపారు. ముందుగా 28 భవనాలకు రూ.1210 కోట్లతో సొంత భవనాలు నిర్మించాలని నిర్ణయించాం. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా చేశామని చెప్పారు. రాష్ట్రంలో మిగిలిన ఎంజేపీ స్కూళ్లకు కూడా అంచెలంచెలుగా సొంత భవనాలు నిర్మించనున్నామన్నారు. ఆయా జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే సొంత భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని లేఖలు రాశామని వివరించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని, బీసీ బిడ్డల విద్యకు సీఎం ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర విభజనకు ముందు రాష్ట్రంలో 41 గురుకుల పాఠశాలల ఉన్నాయయని, 2014-19 మధ్య 65 గురుకులాలను మంజూరు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని చెప్పారు. గత ప్రభుత్వం కేవలం 2 గురుకులాలను మాత్రమే మంజూరు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 108 ఎంజేపీ స్కూళ్లలో 106 స్కూళ్లను టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయి. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో గురుకుల స్కూళ్లు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు. కొండపల్లి ఎంజేపీ స్కూల్ కు ఆనుకుని పోలీసు శాఖకు చెందిన ఎకరా స్థలాన్ని బీసీ బిడ్డల కోసం కేటాయించాలని హోం మంత్రి అనితను మంత్రి సవిత కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉల్లాస్ పథకంలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అక్షరాస్యత పెంపుదలకు కృషి చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

# విజయవాడ, విశాఖ మెట్రోలకు కేంద్రం నిధులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో అటు విజయవాడ ఇటు విశాఖపట్నం రెండు నగరాల్లోనూ మెట్రో రైలు ప్రాజెక్టులు ప్రారంభమయ్యేందుకు మార్గం సుగమమైంది. విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ రూపొందించాలని కోరిన కేంద్ర ప్రభుత్వం దీనికోసం నిధులు కూడా మంజూరు చేసింది. సీఎంపీ రూపొందించేందుకు కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఎంపిక చేసింది ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్. రెండు నగరాల మెట్రో ప్రాజక్టు సీఎంపీ తయారీకు సిస్టర్ ఎంవీఏ సంస్థను ఎంపిక చేశారు. ఇందులో భాగంగా విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు సీఎంపీకు 84.47 లక్షలు, విజయవాడకు 81.68 లక్షలు ఖర్చు కానున్నాయి. దీనికి సంబంధించిన నిధుల్ని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు కేంద్రం మంజూరు చేసింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు 66.15 కిలోమీటర్ల పొడవుతో రానుంది. మొదటి దశలో 38.4 కిలోమీటర్లు కాగా రెండవ దశలో 27.75 కిలోమీటర్లు ఉంటుంది. మొదటి దశలో 1152 కోట్లతో భూసేకరణ, 11,009 కోట్లతో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం ఉంటుంది. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి మొత్తం మూడు కారిడార్లలో విజయవాడ మెట్రో ఉంటుంది. ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కూడా మూడు కారిడార్లలో నిర్మితం కానుంది.



# జగన్ మాట తప్పారు : మర్రి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ప్రతిసారి తనకు మాట ఇచ్చి.. తర్వాత ఆ మాట నిలబెట్టుకోకపోవడం తనను తీవ్రంగా బాధించిందని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తెలిపారు. గురువారం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో మర్రి రాజశేఖర్ విలేకర్లతో మాట్లాడుతూ.. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు. 2019లో తనకు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే విషయాన్ని బహిరంగంగా సభలో సైతం వైఎస్ జగన్ ప్రకటించారన్నారు. అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా సైతం తాను పని చేశానన్నారు. అంతేకాదు.. వైసీపీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అయితే 53 వేల ఓట్లతో ఓడిపోయిన వారికి ఇక్కడ ఇన్చార్జ్ ఇవ్వడం తనకు అర్థం కానీ విషయమని ఆయన పేర్కొన్నారు. తనకు ఇన్చార్జ్ ఇస్తామని చెప్పి మళ్లీ గుంటూరులో ఓడిపోయిన వాళ్లను తీసుకు వచ్చి.. ఇక్కడ ఎందుకు ఇన్చార్జీ ఇచ్చారో తనకు తెలియదన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద అభిమానంతో నాడు తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరానని మర్రి రాజశేఖర్ తెలిపారు. నాలుగు సంవత్సరాలు అధికారం వదులుకొని జగన్ కోసం పార్టీ మారిన తనను వైఎస్ జగన్ గుర్తించలేదన్నారు. వైసీపీకి మర్రి రాజశేఖర్ బుధవారం రాజీనామా చేసిన విషయం విధితమే. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని మూట కట్టింది. ఈ ఎన్నికల్లో ఈ పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. దీంతో వైసీపీలోని పలువురు కీలక నేతలు పార్టీని వీడారు. ఆ క్రమంలో మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు.

# అత్యంత వైభవంగా కదిరి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కదిరి పట్టణంలో వెలసిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజులపాటు అత్యంత వైభవంగా కొనసాగు తాయి. అందులో భాగంగా గురువారం శ్రీవారి బ్రహ్మ రథోత్సవం అత్యంత వైభవంగా కొనసాగింది. ఉదయం 7 గంటల నుండి 7:45 గంటల వరకు బ్రహ్మరథం ముందు ఆలయ ప్రధానార్చకులు ఏవీ నరసింహాచార్యులు, ఏవి పార్థసారథి ఆచార్యులు వుణ్యహ వచనం, బలిహరణ, స్వామి వారి ఆరాధన కుంభ హారతి కార్యక్రమాలను అత్యంత వైభవంగా పూర్తి చేసి స్వామివారి రథాన్ని ముందుకు కదిలించారు. లక్షలాది మంది భక్తులకు గోవింద నామస్మరణల మధ్య బ్రహ్మరథం తిరువీధుల్లో ఊరేగింది. అంతకుముందు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఆలయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, ఇతర నాయకులు బ్రహ్మరథోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని వారు తేరు మోకును లాగి రతాన్ని ప్రారం భించారు. రథ గమనాన్ని భక్తులకు వివరిస్తూ గతాన్ని తిరుమల వీధుల్లో సాఫీగా తిరిగేలా మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, ఆయన తనయుడు బిజెపి రాష్ట్ర యువమోర్చా అధ్యక్షుడు వంశీకృష్ణ వ్యవహరించారు. స్వామి వారి రథం ముందుకు కదులుతుంటే లక్షలాదిమంది భక్తులు రథం పై దవనం మిరియాలు చల్లుతూ మొక్కలు తీర్చు కోవడం జరిగింది. ఎండ వేడిమి తాళలేక ఉన్న భక్తులకు పట్టణవాసులు వాటర్ ప్యాకెట్లు మంచినీళ్లు అందజేస్తూ ఉపశమనం కలిగించారు. మధ్యాహ్నం మూడు ముప్పై ఐదు గంటలకు బ్రహ్మరథం తిరిగి యధా స్థానానికి చేరుకుంది. బ్రహ్మరథం ఆగిన చోట కేరళలో ఆసీనులైన



శ్రీవారు శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు అర్చకులు మహా మంగళహారతి పడుతూ రథాన్ని ముందు కదిలేలా కృషి చేశారు. బ్రహ్మరథం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కదిరి డిఎస్పీ శివన్నారాయణ స్వామి తోపాటు డీఎస్పీలు సిఐలు ఎస్సైలు బందోబస్తు చర్యలు చేపట్టారు. అలాగే బ్రహ్మరథం గవనాన్ని సీసీ, కెమెరాలు డ్రోన్ కెమెరా ల ద్వారా చిత్రీకరించారు. రథోత్సవం అత్యంత వైభవంగా ముగియడంతో భక్తులతో పాటు ఆలయ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

### ఈ.ఎస్.డి.పి పథకం ద్వారా కొత్త పరిశ్రమలకు

# ఆర్థిక మద్దతు వుండదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ఐదేళ్లలో ఎంత మంది పారిశ్రామికవేత్తలు శిక్షణ పొందారని, వారిలో మహిళా పారిశ్రామికవేత్తలు ఎంత మంది ఉన్నారని, ఎంటర్ప్రెన్యూర్షిప్ కమ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కాంపోనెంట్ కింద గత ఐదేళ్లలో ఎన్ని కొత్త ఎంటర్ప్రైజెస్కు అనుమతి ఇచ్చారని లోక్ సభలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్ రావు లు కలిపి అడిగిన ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.
ఆంధ్రప్రదేశ్లో గత ఐదేళ్లలో ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పథకం కింద ఏపీలో శిక్షణ పొందిన 17,883 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఉన్నారని, వీరిలో 10, 003 మంది మహిళలు ఉన్నారని కేంద్ర సహాయ మంత్రి బదులిచ్చారు. ఎంటర్ప్రెన్యూర్షిప్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్రాలకు నిధుల కేటాయింపు లేదని, ఎస్సీ, ఎస్టీ మహిళలు, వికలాంగులు, వెనుకబడినవారు, ఆర్థికంగా వెనుకబడిన బలహీనులు, వంటి వర్గాల్లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పథకం కింద నూతన పరిశ్రమలకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించబడదని కేంద్ర సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే పేర్కొన్నారు.

# వేసవి నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోండి

### మంచినీరు, విద్యుత్ సరఫరా నిరంతరం జరిగేలా చూడండి : సీఎస్ ఆదేశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎండలు రోజురోజుకీ పెరుగుతున్న క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు ఎలాంటి రక్షణ లేకుండా వెళ్లవద్దని సిఎస్ విజయానంద్ ప్రజలకు సూచించారు.ఎండా కాలంలో సాధారణంగా నమోదయ్యే ఉష్ణోగ్రతల కంటే 4 నుంచి 5.4 డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా నమోదైతే ఆ పరిస్థితులను హీట్ వేవ్ అంటారని కొన్నిసార్లు అది 6.4 డిగ్రీల సెల్సియస్ కంటే అధికంగా ఉంటే దానిని తీవ్రమైన హీట్ వేవ్ అంటారని పేర్కొన్నారు.ఎక్కువ ఎండలో తిరిగి వడదెబ్బ తగిలితే శరీరంలో నియంత్రణ వ్యవస్థ దెబ్బతింటుందని,దాని వల్ల శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారని డాక్టర్లు తెలియ జేస్తున్నారని అన్నారు.గత ఏడాది రికార్డులను పరిశీలిస్తే గత ఏడాది మార్చిలో వడగాల్పులు నమోదు కాలేదని ఏప్రిల్ నెలలో రాయలసీమ ప్రాంతంలో 10 రోజులు హీట్ వేవ్ లు,కోస్తా ప్రాంతంలో 9 రోజులు,మే మాసంలో రాయలసీమ ప్రాంతంలో 6 రోజులు,కోస్తా ఆంధ్ర ప్రాంతంలో 5 రోజులు వడగాల్పులు నమోదు అయ్యాయని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు నీటిని అధికంగా తీసుకోవడంతో పాటు తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు.ఎండ వేడిమి అధికంగా ఉన్నప్పుడు ముఖ్యంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు తెలియజేశారు.పళ్ల రసాలు తాగుతూ ప్రధానంగా శరీరం లవణాలను కోల్పోకుండా కాస్త ఉప్పు వేసిన ద్రవపదార్థాలు తీసుకోవాలని వేసవిలో కూల్ డ్రింకులు కాకుండా కొబ్బరి బొండం,మజ్జిగ వంటివి తీసుకోవడం మంచిదని సిఎస్ విజయానంద్ ప్రజలకు సూచించారు.
ఈసమావేశంలో రాష్ట్ర విత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 18వ తేదీన అత్యధికంగా 42.7 సెంటీగ్రేడ్,19న 42.3 సెంటీగ్రేడ్ ఉష్టోగ్రతలు నమోదు అయ్యాయని తెలిపారు.భారత వాతావరణ శాఖ ప్రతి రోజు ఉ.8.30గం.లకు సా.4.30 గం.లకు ఉష్టోగ్రతలకు సంబంధించి బులిటెన్లను జారీ చేస్తుందని చెప్పారు.భారత వాతావరణ శాఖ అంచనా ప్రకారం ఈఏడాది మార్చి నుండి మే వరకూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం



అధికంగా ఉందని తెలుస్తోందని వివరించారు.అధిక ఉష్టోగ్రతలు, వడగాల్పుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై ఇప్పటికే పై వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకున్నట్టు వివరించారు.అంతేగాక ఎప్పటికప్పుడు వాట్సప్,సోషల్ మీడియా ద్వారా అలెర్టులు జారీ చేస్తున్నట్టు కూర్మనాథ్ తెలిపారు.

# ఏప్రిల్ 30న సింహాద్రిఅప్పన్న చందనోత్సవం

విశాఖపట్టణం, మార్చి 19 : ఏప్రిల్ 30వ తేదీన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం జరగనుందని.. సంబంధిత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్లాట్ల ప్రకారం దర్శనాలకు అనుమతించాలని, ఇతర కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. 30వ తేదీ తెల్లవారు ఝాము 3.30 నుంచి 4.30 గంటల వరకు (గంటపాటు) మాత్రమే అనువంశిక ధర్మకర్త, తితిదే నుంచి పట్టువస్త్రాలు సమర్పించే వారికి, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు, దాతలకు అంతరాలయ దర్శనాలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే 29వ తేదీ రాత్రి 6.00 గంటల నుంచే సాధారణ దర్శనాలు నిలిపివేస్తామనే విషయాన్ని భక్తులకు తెలియపరచాలని అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, ఇతర ఏడీసీపీలు, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ఇతర అధికారులతో కలిసి స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం సాయంత్రం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చందనోత్సవం వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. టిక్కెట్ల విక్రయ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నగర పరిధిలోని అనుకూల ప్రాంతాల్లో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిర్ణీత సమయంలోగా టిక్కెట్ల విక్రయాల ప్రక్రియను పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. రూ.1500, రూ.1,000, రూ.300 ధరల మేరకు టిక్కెట్ల జారీ ప్రక్రియను ప్రణాళికాయుతంగా చేపట్టాలన్నారు. టిక్కెట్టుపై హోలో గ్రామ్, వాటర్ మార్కు వచ్చేలా రూపొందించాలని సూచించారు. రూ.1,500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి మాత్రమే నీలాద్రి గుమ్మం వద్ద నుంచి దర్శనానికి అనుమతిస్తారని స్పష్టం చేశారు. అంతరాలయ దర్శనాలను గంటకే పరిమితం చేశామని, అనువంశి ధర్మకర్తలకు, ఇతర అత్యంత ప్రముఖులకు మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. తర్వాత వచ్చిన వారికి అంతరాలయ దర్శనాలు ఉండబోవని తేల్చిచెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది కొండపైకి వాహనాల రాకపోకలను గణనీయంగా తగ్గించాలని, ఆ మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని పోలీసు విభాగ అధికారులకు చెప్పారు. హనుమంతవాక వైపు నుంచి పాత గోశాల వరకు అక్కడ నుంచి అడవివరం వరకు రెండు పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని.. అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని హనుమంతువాక మార్గం వైపు, అడవివరం వైపు వీలైనన్ని పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఈ విషయంపై పోలీసు అధికారులు సంయుక్త పరిశీలన చేసి తుది చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. పరిమిత సంఖ్యలో వెహికల్ పాస్లు జారీ చేయాలని చెప్పారు.
భక్తులకు అసౌకర్యం కలగకుండా కొండ దిగువ నుంచి పైకి తరలించేందుకు.. దర్శనం అయిపోయిన తర్వాత కొండ దిగువన దించేందుకు అనువుగా తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని, ఎక్కడికక్కడ క్యూలైన్లలో విరివిగా తాగునీటి కేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గతం కంటే రెట్టింపు సంఖ్యలో వైద్య శిబిరాలను పెట్టాలన్నారు. మరుగుదొడ్లు ఇతర వసతులు సమకూర్చాలని చెప్పారు. వాహనాల రద్దీని గణనీయంగా తగ్గించేందుకు పాసులను మంజూరు చేయాలని, ప్రయివేటు వాహనాలను కొండపైకి అనుమతించరాదని స్పష్టం చేశారు. పరిశుభ్రతా చర్యలు పక్కాగా చేపట్టాలన్నారు. ఎక్కడికక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్ని విభాగాల అధికారులు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు. పూర్తి పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.
కొండపై అదనపు పార్కింగ్ ప్రదేశం, పోలీస్ ఔట్ పోస్టుపై సూచన
పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు సింహాచలం కొండపై అదనపు పార్కింగ్ ప్రదేశాన్ని అభివృద్ధి చేయాలని, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేయగా సంబంధిత చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి అనుసంధానం చేస్తూ... సెంట్రలైజడ్ పబ్లిక్ అడ్రస్ సిస్టం పెట్టాలని, కొండ మార్గంలో, మెట్ల మార్గంలో విరివిగా మైక్ హారన్లు పెట్టాలని అధికారులకు సూచించారు.



# నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు

● రైల్వే కోడూరు నియోజకవర్గంలో వరస జాబ్ మేళాలు...
● హర్షం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు... ● బాబు,లోకేష్ స్ఫూర్తి తో ముందుకు అంటున్న నరసింహ ప్రసాద్...

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్; అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గంలోని నిరుద్యోగులకు టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ప్రసాద్ నడుంబిగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, తన ఆరాధ్య నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, తన మార్గదర్శి, రోల్ మోడల్ యువ నేత నారా లోకేష్ స్ఫూర్తితో తిరుపతి పరిసర ప్రాంతాల కంపెనీలతో మాట్లాడి రైల్వేకోడూరు నియోజకవర్గ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. మొదటగా రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రంలో జాబ్ మేళా ఏర్పాటు చేసి దాదావు 400 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అలాగే 20వ తేదీ చిట్వేలు మండలంలో జాబ్ మేళా ను ఏర్పాటు చేసి ఇక్కడ కూడా దాదావు 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన పంటలకు కేంద్రంగా ఉన్న రైల్వే కోడూరు నియోజకవర్గంలో పంటలు ఎంత అధికంగా ఉన్నాయో నిరుద్యోగ యువత కూడా అంతే ఉన్నారని, ఇక్కడ ఎటువంటి పరిశ్రమలు లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు కల్పించేవారు లేకపోవడం తో చదువుకున్న ప్రతి ఒక్కరు ఉద్యోగాలు లేక గల్ఫ్ బాట పడుతూ అక్కడ నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో తాను రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తాను రాజకీయాల్లో ఉన్నంతవరకు రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు, నిరుద్యోగ యువతకు, రైతులకు తన వంతు సాయంగా అండగా ఉంటానని హామీ ఇచ్చానని, అయితే గతంలో పోటీ చేసిన సమయంలో తెలుగుదేశం పార్టీ ఓడిపోవడం, ప్రస్తుతం కొన్ని ఇబ్బందుల వలన తాను పోటీ చేయలేకపోవడంతో తాను ఇచ్చిన మాటకు కట్టుబడి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వానికి అండగా తన వంతు సహాయంగా రైల్వే కోడూరు నియోజకవర్గ యువతకు అండగా ఉండేందుకే జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని, ఎందుకు సహకరిస్తున్న మహర్షి అభ్యుదయ సంస్థ వారికి, మోటరోలా కంపెనీ వారికి, అమర్ రాజా కంపెనీ వారికి, ఇతర కంపెనీలకు కూడా తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి చంద్రన్న సారథ్యంలో కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని, జాబ్ మేళాలో ఉద్యోగాలు సంపాదించుకున్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ మంచిని, ముఖ్యమంత్రి, యువత నారా లోకేష్ కష్టాన్ని గుర్తించాలని, వారి మద్దతు మేరకే తిరుపతి ప్రాంతాలలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, కాబట్టి నేటి యువత ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారంటే అందుకు ప్రత్యక్షంగా పరోక్షంగా చంద్రబాబు నాయుడు కృషి ఉందని వారు తెలియజేశారు. ఇప్పటికీ రైల్వే కోడూరు, చిట్వేలు ప్రాంతంలో దాదావు 500 మంది ఉద్యోగ అవకాశాలు పొందడం చాలా ఆనందంగా ఉందని, మరింత మెరుగ్గా ఒక టిడిపి నాయకునిగా, రైల్వే కోడూరు బిడ్డగా, చంద్రన్న సైనికుడిగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుకునేందుకు, రైల్వే కోడూరు నియోజకవర్గంలో యువతకు అండగా ఉండేందుకు ప్రభుత్వం, పార్టీ సహాయంతో ప్రతి పరిశ్రమ తలుపు తట్టి తమ నియోజకవర్గంలో చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని తానే ముందుండి వేడుకుంటానని, అలాగే యువతకు ఉద్యోగాలు ఇస్తున్న ప్రతి పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మన చేతుల మీదుగా జాయినింగ్ లెటర్స్ ఇస్తుంటే నిరుద్యోగ యువతలో కనిపిస్తున్న ఆనందం వెలకట్టలేనిదని ఆయన తెలియజేశారు.

### ఆంధ్రప్రదేశ్ను సందర్శించిన

# నేషనల్ డిఫెన్స్ కాలేజ్ బృందం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : న్యూఢిల్లీ నేషనల్ డిఫెన్స్ కాలేజ్ కు చెందిన ఉన్నత స్థాయి బృందం గురువారం తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థను సందర్శించింది. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ జనరల్ ఆర్.పి. సిసోడియాతో బృందం సమావేశమైంది. సిసోడియా మాట్లాడుతూ, తాను గతంలో ఇదే ప్రతిష్టాత్మక కోర్సులో భాగస్వామి అయ్యానని, తన అనుభవాలను బృందంతో పంచుకున్నారు. అనంతరం బృందం విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోనంకి కుర్మానాథ్ను కూడా కలిసింది.
సిసోడియా మాట్లాడుతూ మార్చి 17 నుంచి 21 వరకు ఆర్థిక భద్రతపై అధ్యయన భాగంగా ఈ బృందం ఆంధ్రప్రదేశ్ను సందర్శిస్తోందన్నారు. ఇందులో బ్రిగేడియర్ స్థాయి భారత సైనిక అధికారులతో పాటు, ఉన్నత స్థాయి సివిల్ సేవల అధికారులు (జాయింట్ సెక్రటరీలు/డైరెక్టర్లు), 32 స్నేహపూర్వక విదేశాలకు చెందిన సైనిక అధికారులు పాల్గొన్నారన్నారు.
నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ కోర్సు లో భాగంగా బృంద సభ్యులు వివిధ రాష్ట్రాలను సందర్శించి, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు, ఐటీ, పర్యాటకం, పరిశ్రమలు, గ్రామీణ, పట్టణ అభివృద్ధిలో రాష్ట్రం సాధించిన పురోగతిని పరిశీలించారు. ఈ కోర్సులో భాగంగానే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సుపరిపాలన సాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ను అధ్యయన ప్రాంతంగా ఎంపిక చేశారు. ఈ బృందం గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, సంబంధిత శాఖల అధిపతులతో సమావేశం కావాలని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ ఎయిర్ మార్షల్ అభ్యర్థించినట్టు సిసోడియా తెలిపారు.

# అందమైన లొకేషన్లు ఉన్నాయి

● భారీ స్థాయిలో రాయితీలు ఇస్తాం ● సింగిల్ విండో ద్వారా వెంటనే అనుమతిస్తాం ● అసెంబ్లీలో సినీ పరిశ్రమపై ప్రశ్నోత్తరాలు
● చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ● వివరాలు వెల్లడించిన మంత్రి దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కేవలం షూటింగ్ చేసి వెళ్లిపోవడం, ఆదాయం తీసుకోవటం కాకుండా.. స్టూడియోల నిర్మాణంపై దృష్టి సారించాలని సినీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. విశాఖలో సినీ పరిశ్రమపై విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అసెంబ్లీలో మట్లాడుతూ.. సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం స్టూడియోల నిర్మాణానికి గతంలో ప్రభుత్వం భూములు కేటాయించిందన్నారు. ఆ క్రమంలో ప్రముఖ నిర్మాత రామానాయుడు స్టూడియో నిర్మాణానికి 35 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. అయితే.. ఆ భూమిని స్టూడియో కోసం వినియోగించకుండా కొంత భూమిని లే అవుట్లు వేసి విక్రయించే ప్రయత్నాలు జరిగాయని, తాను న్యాయపోరాటంతో లేఅవుట్ విక్రయాలను నిలువుదల చేయించానని తెలిపారు.. తాజాగా ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. రామానాయుడు స్టూడియోకు గతంలో ఇచ్చిన భూములను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఇచ్చిన ప్రభుత్వం వేరు.. అమ్మింది వేరు..
ప్రభుత్వం నుంచి తీసుకున్న భూమిని స్టూడియో కోసం వినియోగించలేనందున ఆ భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే రామకృష్ణబాబు కోరారు. దీనికి మంత్రి దుర్గేష్ సమాధానం చెబుతూ.. గతంలో రామానాయుడు స్టూడియో కోసం 34.44 ఎకరాలు భూమి కేటాయించామని, దానిలో కొంతభాగం 15ఎకరాల్లో లేఅవుట్ వేసి వేరే అవసరాల కోసం వాడాలని చూశారన్నారు. ఇచ్చిన ప్రభుత్వం వేరు.. వేరే అవసరాల కోసం వాడాలని చూసిన ప్రభుత్వం వేరు అని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వంలో గతంలో ఏం జరిగిందనే దాని కంటే సినీ పరిశ్రమను ఏపీలో అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని చెప్పారు. విశాఖలో ఇప్పటికిప్పుడు సినీ ఇండస్ట్రీ తీసుకువచ్చే ప్రతిపాదన లేదన్నారు. సినీ నిర్మాతలు, ప్రముఖులతో మాట్లాడి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఏపీలో సినిమాలు తీసేందుకు చాలా లొకేషన్లు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ బొత్స మండలిలో మాట్లాడుతూ.. విశాఖలో గత ప్రభుత్వాల సమయాల్లో భూకేటాయింపులు జరిగాయి. అవి ఇప్పుడు చర్చించదలుచుకోలేదు కానీ.. అక్కడ భూములు తీసుకున్న వారు స్టూడియోలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలి. భవిష్యత్తులో కాకుండా.. వెంటనే కొనసాగించే ప్రయత్నం చేయాలని కోరారు.

### ఏపీమార్క్ఫెడ్

# కనీస మద్దతు ధర అమలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పలు రకాల పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కార్యకలాపాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా అమలు చేస్తున్నది ఏపీమార్క్ఫెడ్. రైతులకు మద్దతు ఇవ్వడానికి మరియు అమ్మకాల ఇబ్బందులను నివారించడానికి నిబద్ధతతో కూడిన ప్రయత్నంలో భాగంగా ఈ విధానాన్ని అమలు చేయడం జరుగుచున్నది. ధర మద్దతు పథకం క్రింద, మరియు ఎన్సీసీఎఫ్ సహకారంతో, ఖరీఫ్ 2024-25 లో కందిపప్పును మరియు రబీ 2025 లో శనగపప్పు, పెసలు మరియు మినుములను సేకరిస్తోంది. సేకరణ సజావుగా ఉండేలా చూసుకోవడానికి, ప్రధాన వ్యవసాయ జిల్లాల్లో 547 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. సీఎంఏపీపీ ద్వారా సేకరణ పారదర్శకంగా జరుగుతోంది, రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా చెల్లింపులను జమచేయడం జరుగుతుంది.
ఖరీఫ్ 2024-25 లో రాష్ట్రానికి కేటాయించిన రెడ్ గ్రామ్ 95,619 పరిమాణం సేకరణకు క్వింటాల్కు ఛ7,550 లుగా నిర్ధారించడ జరిగింది. ఇందుకై శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, బాపట్ల తదితర జిల్లాల్లో 197 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకూ 190.43 విలువైన 25,223 లను కొనుగోలు చేయడం జరిగింది. రబీ 2025 సీజన్ లో రాష్ట్రానికి కేటాయించిన 74945 బెంగాల్గ్రామ్ సేకరణకు క్వింటాల్కు రూ.5,650/- లు కనీస మద్దతు ధరను నిర్ధారించడం జరిగింది. దీని సేకరణకై వైఎస్ఆర్ కడప, అనంతపురం, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు తదితర జిల్లాల్లో 177 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా రబీ 2025 సీజన్ లో రాష్ట్రానికి కేటాయించిన 13575 గ్రీన్ గ్రామ్ సేకరణకు క్వింటాల్ కు రూ.8,682/- లుగా కనీస మద్దతు ధరను నిర్ధారించడం జరిగింది. ఇందుకై బాపట్ల, గుంటూరు, ఏలూరు, శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో 55 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మార్కెట్ లో గ్రీన్గ్రామ్ క్విటాల్ ధర రూ.7,700/- మాత్రమే.

# తిరుమలలో శ్రీ విశ్వావసు నామ ఉగాది ఉత్సవాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రఖ్యాత వుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. మంగళవారం నాడు 65,487 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 23,909 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.75 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.
వైకుంఠం క్యూ కాంప్లెక్స్లో 22 కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లలో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ నెల 30వ తేదీన తెలుగు సంవత్సరాది ఉగాది పండగ. శ్రీ విశ్వావసు నామ ఉగాది పండగను అత్యంత వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు చర్యలు తీసుకుంటోన్నారు. అదే రోజున వేలాదిమంది భక్తుల సమక్షంలో శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా చేపట్టనున్నారు. ఉగాది పండగను అత్యంత వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తోన్నారు.
వేలాది మంది భక్తుల సమక్షంలో శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం జరుగుతుంది. ఉగాది రోజున ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య విమాన ప్రాకారం, ధ్వజస్తంభం

### పండుగను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు

చుట్టూ ఊరేగింపుగా మలయప్పస్వామివారు ఆలయంలోనికి ప్రవేశిస్తారు. అనంతరం శ్రీవారి మూలవిరాట్టు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. ఆ తరువాత పంచాగ శ్రవణ కార్యక్రమం ఉంటుంది. టీటీడీ ఆగమ పండితులు, అర్చకులు శ్రీవారి ఆలయం బంగారు వాకిలి వద్ద శాస్త్రోక్తంగా ఉగాది ఆస్థానాన్ని నిర్వహిస్తారు.
ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో ఈ నెల 25వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగనుంది. ఆ రోజున ఆలయాన్ని శుద్ధి చేస్తారు అర్చకులు. ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి.. తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేస్తారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేస్తారు. సంవత్సరంలో నాలుగుసార్లు అంటే- ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.



ఈ ప్రపంచంలో యునైటెడ్ నేషన్స్ లో సభ్యత్వం ఉన్న 193, ఆ సభ్యత్వం లేని రెండు దేశాలను కలుపుకుని మొత్తం 195 దేశాలు ఉన్నాయి. దాదాపు రెండు వందల సంఖ్యకు దగ్గరగా ఉన్న దేశాలు ప్రపంచంలో ఉన్నా, ప్రపంచాన్ని శాసించే దేశాలు,ప్రపంచానికే సింహస్వప్నాలుగా నిలిచే దేశాలు మాత్రం నాలుగే నాలుగు. అవి అమెరికా,చైనా,ఇండియా,రష్యా. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన సైన్యం కలిగిన దేశం. దీనికి అత్యాధునిక ఆయుధాలు, ప్రపంచవ్యాప్తంగా మిలిటరీ బేసులు ఉన్నాయి. నాటోలో కీలక సభ్యుడు కావడంతో, ఇతర పాశ్చాత్య దేశాల మద్దతు కూడా ఎక్కువగా ఉంది. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. డాలర్ ప్రపంచ కరెన్సీగా ఉండటం వల్ల దీనికి అదనపు శక్తి ఉంది. ఉత్తర అమెరికాలో స్థిరమైన భౌగోళిక శక్తిగా కూడా ఉంది. నాటో , జి సెవెన్ వంటి సమూహాల్లో కీలకంగా ఉంది. చైనా: ప్రపంచంలో అతిపెద్ద సైనిక బలగం (పి ఎల్ ఏ) కలిగి ఉంది. చైనా సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చెందుతూ, కొత్త మిస్సైల్స్, యుద్ధ నౌకలు, డ్రోన్లు రూపొందిస్తోంది. ప్రపంచ రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. ఉత్పత్తి రంగంలో గణనీయమైన ఆధిపత్యం కలిగి ఉంది. చైనా ఆసియాలో అతిపెద్ద దేశం, విస్తృత భూభాగంతో ఉంది. బ్రిక్స్ , ఎస్ సి ఓ (శాంఘై సహకార సంస్థ) లో బలమైన సభ్యత్వం ఉన్న దేశం కూడా. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద సైనిక శక్తిగా ఉంది. పరమాణు ఆయు ధాలు, సముద్ర, భూభాగ, గగన తల శక్తులతో కూడిన సమగ్ర రక్షణ వ్యవస్థ కలిగి ఉంది. వేగంగా అభివృద్ధి

## ప్రపంచానికే సింహ స్వప్నాలు!

చెందుతున్న దేశం. ఐటీ, తయారీ, సేవా రంగాల్లో భారీ ఎదుగుదలతో ఉన్నది. ఆసియా మధ్యలో ఉండటం వల్ల వ్యూహా త్మకంగా కీలకమైన దేశం. క్వాడ్,బ్రిక్స్ ,ఎస్ సి ఓ వంటి సమూహాల్లో సభ్యత్వం కలిగి ఉంది. రష్యా చరిత్రలోనే బలమైన సైనిక శక్తిగా ప్రసిద్ధి. ఆధునిక ఆయుధ వ్యవస్థలు, పెద్ద పరమాణు నిల్వలతో యుద్ధంలో గట్టి ప్రాబల్యం కలిగి ఉంది. సహజ వనరులు, ముఖ్యంగా చమురు, వాయువు ఆధారంగా ఆర్థికంగా బలంగా ఉంది. యూరేషియాలో విస్తరించి ఉ ండటంతో ఆరాచక విధానాల్లో ప్రభావం చూపుతోంది. బ్రిక్స్, ఎస్ సి ఓ లో చైనా, భారతదేశంతో కలిసి పనిచేస్తుంది.ఈ నాలుగు దేశాలపై ప్రపంచం ఆధారపడటానికి కొన్ని ముఖ్య కారణాలు వాణిజ్య ఒప్పందాలు, పెట్టుబడులు, ఉత్పత్తి రంగంలో సహకారం ద్వారా ఆర్థిక సహ కారం, సంయుక్త సైనిక విన్యా సాలు, రక్షణ పరికరాల కొనుగోలు, వ్యూహాత్మక భాగ స్వామ్యాలు ద్వారా రక్షణ సంబంధాలులోబీ సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలో సహకారం, నూతన ఆవిష్క రణల ద్వారా సాంకేతిక – శాస్త్రీయ పరిశోధనలలో పరస్పర సహకారం కోసం ఈ దేశాలపై ప్రపంచం ఆధారపడి ఉంటుంది. కాని ఈ నాలుగు శక్తివంతమైన దేశాల్లో యూరోప్ దేశాలు ఎక్కువగా భారతదేశం వైపు మగ్గు చూపిస్తున్నాయి. దానికి నిదర్శనమే తాజాగా న్యూజిలాండ్ ప్రధాని భారత్ పర్యటన, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా పర్యటనలు. ఆర్థిక అవకాశాలు, రక్షణ సహకారం, అంతర్జాతీయ వ్యూహ ప్రాముఖ్యత, సాంస్కృతిక -ప్రజాస్వామ్య సంబంధాలు వంటి అంశాలే ప్రధానంగా భారత్ వైపు ప్రపంచమే చూసేలా చేస్తూ ఉంది. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. విదేశీ పెట్టుబడులకు అనుకూలంగా మారుతోంది.ఆర్థిక అవకాశాలకు అనుకూలంగా ఉంది. భారత దేశ రక్షణ పరికరాల కోసం ఫ్రాన్స్, జర్మనీ, యుకె వంటి దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందం ఒక ఉదాహరణ. యూరోప్కు ఇండో-పసిఫిక్ ప్రాంతం ముఖ్యం కనుక భారతదే శం ఓ విశ్వసనీయ దేశంగా మారింది.భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ఇది యూ రోపియన్ దేశాలకు ఆకర్షణీయమైన అంశం. చైనా, రష్యా నియంత్రణ విధానాల నుంచి దూరంగా ఉ డటానికి భారతదేశాన్ని భాగస్వామిగా ఎంచుకుంటున్నారు.చైనాతో పోల్చితే భారత దేశం ప్రజాస్వామ్య దేశం. భారత దేశంలో ప్రజాస్వామ్య పాలనఉంది. చైనా నియంత్రణ విధానాలు ఇతర దేశాల కు ఆందోళన కలిగిస్తున్నాయి.గ్లోబల్ ట్రేడ్లో అనుకూలత వల్ల కూడా భారత దేశం వైపు ప్రపంచం ఆకర్షితం అవుతుంది. చైనా ఉత్పత్తులపై చాలా దేశాలు పన్నులు పెంచుతున్నాయి, కానీ భారతదేశం ప్రత్యామ్నాయంగా మారుతోంది. రష్యాతో పోల్చితే భారతదేశం మంచి అంతర్జా తీయ సంబంధాలు ఉన్న దేశం. భారతదేశం పశ్చిమ దేశాలతో కూడా స్నేహ పూర్వకంగా ఉంది, అయితే రష్యా అగ్రరాజ్యాలతో విభేదిస్తోంది.ఆర్థిక వృద్ధి విషయంలో కూడా భారతదేశం రష్యాతో పోలిస్తే వేగంగా అభివృద్ధి చెందుతోంది. అమెరికాతో పోల్చితే భారత్కు తక్కువ వ్యతిరేకత ఉంది. అమెరికాకు వ్యతిరే కంగా చాలా దేశాలు ఉండగా, భారతదేశం అందరితో సమన్వయంగా వ్యవహరి స్తోంది.తక్కువ వ్యయంతో అధిక ప్రగతి కూడా భారత్ లోనే కనిపిస్తుంది. భారత దేశంలో మానవ వనరుల సామర్థ్యం ఎక్కువగా ఉండటంతో, అంతర్జాతీయంగా ఇంజనీరింగ్, సైన్స్ రంగాల్లో ముందంజలో ఉంది. ఇదంతా ఒక ఎత్తైతే మోది కూడా భారత దేశాన్ని ఆదరించే దేశాలకు వెళ్తూనే ఉన్నారు. భారతీయ మూలాలు ఉన్న మారిషస్ కు ఆయన పర్యటన ఇందుకు నిదర్శనం. అలాగే తాజాగా అమెరికా శాస్త్రవేత్త లెక్స్ ఫ్రిడ్మాన్ తో మోది ఇంటర్వ్యూలో పాల్గొనడం కూడా భారత దేశాన్ని అంతర్జాతీయంగా నిలబెట్టే ప్రక్రియలో ఒక భాగమే.

భారతదేశం తన కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో పెంచుకుంటూ ముందుకు సాగుతోంది. యూరోపియన్ దేశాలు కూడా దీన్ని వ్యూహాత్మకంగా ఆసక్తిగా పరిశీలిస్తున్నాయి. ఈ అభివృద్ధి ధోరణి కొనసాగితే, భవిష్యత్తులో భారతదేశం మరింత శక్తివంతమైన దేశంగా, ఇంకా చెప్పాలంటే సూపర్ పవర్ గా మారడానికి అట్టే కాలం పట్టదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అమెరికా-భారత మైత్రికి బలమైన పునాది!

■ తులసి గబ్బార్డ్ భారత పర్యటనతో మరింత బలోపేతం ■ ఆర్మీ నేషనల్ గార్డ్తో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ■ అమెరికా నిఘా సంస్థల సహకారంతో ఉగ్రవాద నిర్మూలన కు సమన్వయం ■ భారతదేశం - అమెరికా మధ్య చాలా స్పష్టమైన అభిప్రాయం



తేజస్వి
హైదరాబాద్

తులసి గబ్బార్డ్ అమెరికా రాజకీయాల్లో ఎంతో ప్రాముఖ్యతను సంపాదించిన నేత. 2013 నుంచి 2021 వరకు ఆమె హవాయి ప్రాతినిధ్యం వహించారు. ఆమె హిందూ మతాన్ని విశ్వసించే మొదటి అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు. తులసి గబ్బార్డ్ ఇప్పుడు అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్గా ఉండటం భారతదేశానికి ఉగ్రవాద నిర్మూలన, సాధారణ పరిపాలనలో అనేక విధాలుగా ఉపయోగ కరంగా ఉండే అవకాశం ఉంటుంది. ఇది భారతదేశం, అమెరికా మధ్య ఉన్న మానవీయ సంబంధాలను బలపరిచే అంశం.ఆమె వ్యక్తిగతంగా భారతదేశ సంస్కృతిని గౌరవించడమే కాకుండా, ఆ దేశ ఉగ్రవాద బాధితులకు మద్దతుగా కూడా నిలిచారు. ఉగ్రవాదంపై ఆమె స్పష్టమైన మరియు కఠినమైన వైఖరి కలిగి ఉండటం భారతదేశానికి సహాయపడే ముఖ్యమైన అంశం. అయితే, ఆమె భారతీయ మూలాలున్న వ్యక్తి కాదు. ఆమె తల్లి హిందూ మతం స్వీకరించడంతో, తులసి కూడా హిందూ మతాన్ని అనుసరిస్తున్నారు. తులసి గబ్బార్డ్ 2013 నుండి 2021 వరకు హవాయి నుండి కాంగ్రెస్ సభ్యురాలిగా పనిచేశారు. ఆమె అమెరికా కాంగ్రెస్లో తొలి హిందూ సభ్యురాలు. తులసి గబ్బార్డ్కు ఆర్మీ నేషనల్ గార్డ్తో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉంది, ఇందులో ఇరాక్, కువైట్ వంటి దేశాల్లో సేవలు అందించారు.

తులసి గబ్బార్డ్ను నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్గా నియమించడం ద్వారా, అమెరికా నిఘా సంస్థలు భారతదేశంతో ఉగ్రవాద నిర్మూలనలో మరింత సమన్వయం చేయగలవు. ఆమెకు భారతదేశంపై ఉన్న ప్రత్యేకమైన మమకారం, హిందూ మతంపై విశ్వాసం, మరియు ఉగ్రవాదంపై కఠినమైన వైఖరి కారణంగా, భారత్తో నిఘా సమాచారం పంచుకోవడంలోనూ, ఉగ్రవాద నిర్మూలనలోనూ భారత్ కు అమెరికా సహకారం మరింత బలపడే అవకాశం ఉంది. అంతేకాకుండా, తులసి గబ్బార్డ్ నియామకం భారతదేశం – అమెరికా మధ్య సాధారణ పరిపాలనలో కూడా సహకారాన్ని మెరుగుపరచగలదు. ఆమె నియామకం ద్వారా, రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం, రక్షణ, ఆర్థిక, సాంకేతిక రంగాలలో సహకారం మరింత బలపడే అవకాశం ఉంది.

భారతదేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోంది, ముఖ్యంగా పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థల నుండి. అమెరికా నిఘా వ్యవస్థలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనవిగా గుర్తించబడ తాయి. తులసి గబ్బార్డ్ 'డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటలిజెన్స్' (డి ఎన్ ఐ)గా ఉన్నచోట, ఈ నిఘా సంస్థలు భారతదేశంతో మరింత సమన్వయాన్ని పెంచే అవకాశం ఉంది.తులసి గబ్బార్డ్ ఆధ్వర్యంలో, అమెరికా నిఘా సంస్థలు (సి ఐ ఏ , ఎఫ్ బి ఐ , ఎన్ ఎస్ ఏ ) భారతదేశ నిఘా సంస్థలతో (రా , ఐబి , ఎన్ ఐ ఏ ) మరింత సమర్థవంతంగా సమాచారాన్ని పంచుకునే అవకాశం ఉంది.ఇది ముఖ్యంగా ఉగ్రవాద ముఠాల కదలికలు, ఆర్థిక లావాదేవీలు, శిక్షణ శిబిరాలు గురించి ముందుగానే సమాచారం అందించడంలో సహాయపడుతుంది. అమెరికా వద్ద ఉన్న సాంకేతిక నిఘా మెకానిజమ్ (టెక్ సర్వేలేన్స్ మెకానిజం) ద్వారా భారతదేశం ఉగ్రవాదుల ఆచూకీని త్వరగా కనిపెట్టగలదు.

తులసి గబ్బార్డ్ అమెరికాలో ఉన్న పాకిస్తాన్ స్పాన్సర్డ్ టెర్రరిజం గురించి చాలా స్పష్టమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్న వ్యక్తి.ఆమె అమెరికా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పాకిస్తాన్కు ఇచ్చే ఆర్థిక, రక్షణ సహాయాన్ని తగ్గించే చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అంతే కాకుండా, పాకిస్తాన్ ఎఫ్ ఏ టి ఎఫ్ (ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ) బ్లాక్లిస్ట్లో చేరేలా ప్రయత్నాలు చేసే అవకాశాలు ఉన్నాయి. అమెరికా డిఫెన్స్, ఇంటెలిజెన్స్ కమ్యూనిటీలో, తులసి గబ్బార్డ్ ద్వారా భారతదేశం మద్దతుగా ఉండే విధంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. కశ్మీర్ ప్రాంతంలో ఉన్న ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం నిత్యం పోరాటం చేస్తోంది.డ్రోన్ నిఘా, హై-రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రా లు, సైబర్ నిఘా ద్వారా అమెరికా సహాయం అందించగలదు. అమెరికా ఇప్పటికే సైబర్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రానిక్ నిఘా , సిగ్నల్స్ ఇంటెలిజెన్స్ లో ప్రపంచంలో అగ్రగామిగా ఉ ంది.తులసి గబ్బార్డ్ నేతృత్వంలో, భారతదేశం ఈ రకాల నిఘా సహాయాన్ని మరింతగా పొందే అవకాశం ఉంది.

ఇక సాధారణ పరిపాలన విషయానికి వస్తే, ఉగ్రవాద నిర్మూలన కంటే ముందుగా, అమెరికా మరియు భారతదేశం మధ్య సాధారణ పరిపాలనలో కూడా సహకారం మెరుగుపడే అవకాశం ఉంది.రక్షణ రంగంలో సంబంధాలు బలపడే అవకాశాలు ఉన్నాయి. తులసి గబ్బార్డ్ అమెరికా-భారతదేశ రక్షణ సంబంధాలను బలోపేతం చేయొచ్చు. భారతదేశం ఇప్పటికే ప్రిడేటర్ డ్రోన్స్, అపాక్ హెలికాప్టర్లు వంటి యుద్ధ సామగ్రిని అమెరికా నుండి కొనుగోలు చేస్తోంది. తులసి గబ్బార్డ్ కారణంగా ఈ ఒప్పందాలు మరింత వేగవంతమవుతాయి.అమెరికా ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారతదేశాన్ని ప్రధాన భాగస్వామిగా చూస్తోంది.తులసి గబ్బార్డ్ భారతదేశంతో క్వాడ్ సహకారాన్ని బలోపేతం చేయగలదు.చైనా విస్తరణవాద విధానాన్ని అరికట్టడంలో భారతదేశానికి తులసి గబ్బార్డ్ సహాయం అందించే అవకాశం ఉంది. సాంకేతిక రంగంలో గమనిస్తే సైబర్ సెక్యూరిటీ,కృత్రిమ మేధ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో అమెరికా చాలా ముందుంది.తులసి గబ్బార్డ్ ఆధ్వర్యంలో, భారతదేశం అమెరికా నుండి సాంకేతిక మార్గదర్శకత్వాన్ని, సహకారాన్ని పొందే అవకాశాలు మెరుగుపడతాయి.తులసి గబ్బార్డ్ భారతదేశ సంస్కృతిని గౌరవించే అమెరికా రాజకీయ నాయకురాలు కావడంతో, ఆమె నిర్ణయాలు భారతదేశ ప్రయోజనాలకు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. తులసి గబ్బార్డ్ చాలా సందర్భాల్లో భగవద్గీతను చదువుతూ, భారతీయ సంస్కృతిని గౌరవిస్తూ కనిపించారు.భారతదేశం మతపరమైన సహనశీలతను గౌరవించే విధంగా అంతర్జాతీయ వేదికలపై ఆమె మద్దతుగా నిలబడే అవకాశం ఉంది.హిందూ మతాన్ని విమర్శించే అంతర్జాతీయ వర్గాలకు తగిన విధంగా సమాధానం చెప్పగల అవకాశం ఉంది.అమెరికాలో ఉన్న భారతీయ వలసదారుల హక్కులను పరిరక్షించేలా తులసి గబ్బార్డ్ చర్యలు తీసుకోవచ్చు.వీసా విధానాలను సరళతరం చేయడం, భారతీయ విద్యార్థులకు మద్దతు అందించడం వంటి కార్యక్రమాల్లో ఆమె ముఖ్యపాత్ర పోషించగలరు. మొత్తం మీద తులసి గబ్బార్డ్ను 'డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటలిజెన్స్'గా నియమించడం భారతదేశానికి భారీగా లాభదాయకంగా మారే అవకాశం ఉంది.ఉగ్రవాద నిర్మూలనలో మరింత సహకారం, భారతదేశ రక్షణ వ్యూహంలో సహకారం,సాంకేతిక రంగంలో ప్రగతి,అమెరికా-భారత దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం వంటి అంశాలలో తులసి గబ్బార్డ్ ప్రముఖ పాత్ర పోషించే అవకాశం ఉంది.

# పునర్విభజన మంచిచెడులను నిగ్గు తేల్చాలి!



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఏ.పి. శాసనమండలి

■ వాయిదాలతో సమస్యలకు పరిష్కారం దొరకదు ■ రాజ్యాంగ, ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపేలా విధానాలుండాలి
■ జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్సభలో ప్రాతినిధ్యం కావాలి
■ దేశ స్థూల ఉత్పత్తికి దాదాపు 36 శాతం మేర నిధులందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు
■ గత రెండున్నర దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాల పై నిర్లక్ష్య ధోరణి

సమస్యను దాటవేయడం, వాయిదా వేయడం ద్వారా అది పరిష్కారం కాబోదు. ఎదుర్కోవడం ద్వారానే దానికి సహేతుకమైన ముగింపు లభిస్తుంది' అన్నది రాజకీయ నీతిజ్ఞులు చెప్పిన నానుడి. కానీ, మన దేశంలో క్లిష్టమైన సమస్యలను వాయిదా వేస్తూ వాటిని సంక్లిష్టంగా మార్చడం స్వాతంత్ర్యానంతరం దేశాన్ని ఏలిన పాలకులు చాలామంది అనుసరించిన పంథా! 2026లో చేపట్టవలసిన దేశ జన గణన, దాని ఆధారంగా చేయాల్సిన లోక్సభ నియోజకవర్గాల పునర్విభజనను ఓ 30 ఏళ్లపాటు వాయిదా వేయాలంటూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కొత్తగా ఓ ప్రతి పాదన చేస్తున్నారు.

స్టాలిన్ చేసిన ప్రతిపాదనకు సంబంధించిన మంచి చెడులను విశ్లేషించే క్రమంలో 'పునర్విభజన సమస్య'లో ఇమిడివున్న రాజ్యాంగ, ప్రజాస్వామ్య స్ఫూర్తి, విధానాలకు విరుద్ధంగా ఉన్న అంశాలను సునిశితంగా పరిశీలించడం ముఖ్యం. మన రాజ్యాంగ కర్తలు నిర్ణీత వయోపరిమితి దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారు. అంతేకాకుండా ప్రతిఒక్కరి ఓటుకు ఒకే విలువ అనే ప్రాతిపదికన ప్రతి రాష్ట్రానికి జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్సభలో ప్రాతినిధ్యం ఉండాలని రాజ్యాంగం ద్వారా నిర్దేశించారు. అయితే, దేశంలో జనాభా రేటులో ప్రాంతాల వారీగా తీవ్ర వ్యత్యాసాలు చోటుచేసుకుంటాయని ఆనాడు ఊహించలేదు. అయితే, 1976లో జానాభా ఆధారంగా జరిగిన పునర్విభజన తర్వాత ఈ ప్రక్రియ ప్రతి 10 ఏళ్లకు చేపట్టవలసి ఉన్నప్పటికీ నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి పునర్విభజనను 2000 సంవత్సరం వరకూ జరగకుండా స్థంభింపజేశారు. 2001లో 84వ రాజ్యాంగ సవరణ తెచ్చి 2026 తర్వాత మాత్రమే జనగణన ద్వారా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టే వెసులుబాటును కల్పించారు.

చివరసారిగా 1976లో జరిగిన పునర్విభజన తర్వాత దేశంలో సామాజికంగా, ఆర్థికంగా అనేక పరిణామాలు చోటుచేసుకొన్నాయి. జాతీయ విధానంగా తీసుకొన్న జనాభా నియంత్రణకు అనేక రాష్ట్రాలు.. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు విశేషంగా కృషి చేశాయి. దాంతోపాటు విద్య, ఆరోగ్యం, ఉపాధి మొదలైన కీలకరంగాలలో ముందంజ వేసి సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధించాయి. అదే సమయంలో దేశంలోని పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ లాంటివి అభివృద్ధిలో వెనక్కుపోయి 'బీమారు' (రోగగ్రస్తమైన) రాష్ట్రాలుగా గణతికెక్కాయి. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగంలో 282 అధికరణ ప్రకారం ప్రాంతీయ అసమానతల్ని తొలగించడానికి కేంద్రం తన విచక్షణాధికారాలను ఉపయోగించి 'బీమారు' రాష్ట్రాలకు అధిక నిధులు ఇవ్వడంబీ ఆర్థికాభివృద్ధి సాధించిన దక్షిణాది రాష్ట్రాలకు అరకొర నిధులు విధిలించడం రివాజుగా మారింది. ఈ చర్య పైకి రాజ్యాంగబద్ధమైనదిగా కన్పిస్తున్నప్పటికీ.. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రాలను శిక్షించడంగానే భావించాలి. ఈ అన్యాయాన్ని గత రెండున్నర దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాల వివిధ వేదికల ద్వారా ఎలుగెత్తి చాటుతున్నాయి. దేశ జనాభాలో 18 శాతంగా ఉన్న




దక్షిణాది రాష్ట్రాలు దేశ స్థూల ఉత్పత్తికి దాదాపు 36 శాతం మేర నిధులను సమకూరుస్తుంటే, కేంద్రం తిరిగి వాటికి అరకొరగా నిధులు అందించడం దక్షిణాది ప్రాంత ప్రజలను బాధిస్తోంది.

ఇక, జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్సభలో ప్రాతినిధ్యం ఉండాలన్న రాజ్యాంగ సూత్రం యధాతథంగా అమలు చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు సహజంగానే లోక్సభలో ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. అలాగే, ఉత్తరాదిన ఉన్న కొన్ని రాష్ట్రాలకు, మధ్య భారతంలోని మరికొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పెరుగుతుంది. ఈ అంశాన్నే ఇపుడు స్టాలిన్, రేవంత్ రెడ్డి లాంటి వారు ప్రశ్నిస్తున్నారు. సామాజికాభివృద్ధి సాధించడంలో వెనుకబడిన రాష్ట్రాలకు అధిక మొత్తంలో నిధులు అందించడంతోపాటు లోక్సభలో హెచ్చు ప్రాతినిధ్యం ఇవ్వడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న నేడు జాతీయ స్థాయిలో ప్రతి ఒక్కరూ చర్చిస్తున్నారు. దీనిపైననే ఇపుడు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రంతో అమీతుమీ తేల్చుకోవాలనుకొంటున్నారు. ఎం.కె. స్టాలిన్, ఎ. రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్యలు ఎన్డీయేతర పార్టీల ముఖ్యమంత్రులు కనుక ఈ సమస్యపై బహిరంగంగా మాట్లాడగలుగుతున్నారు. సమస్య సహేతుకంగా పరిష్కారం కావడానికి కలిసికట్టుగా రావాలంటూ దక్షిణాదిలోనే అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నారు. నిజానికి ఇదే సమస్యను దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం అందరికంటే ముందుగా లేవనెత్తి జాతీయ స్థాయిలో చర్చకు ఆస్కారం కల్పించింది నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడే. అయితే, ప్రస్తుతం ఎన్డీఏలో భాగస్వామి అయినందువల్ల కొన్ని రాజకీయ అనివార్యతల దృష్ట్యా ఆయన ఇంకా మౌనాన్ని వీడడం లేదు. అయితే, పునర్విభజన అంశం రాష్ట్ర ప్రయోజనాలతో, ప్రజల సెంటిమెంట్తో ముడిపడినదే కానీ, రాజకీయ పరమైనది కానందువల్ల చంద్రబాబునాయుడు నేడోరేపో తగిన సమయం, వేదిక చూసి స్పందించే అవకాశం ఉంది.

కాగా, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ పిల్లల్ని ఎక్కువుగా కనాలంటూ తన రాష్ట్రంలోని నవ దంపతులకు సూచన చేస్తున్నారు. కొత్తగా పెళ్లయిన వారు ఎక్కువ మంది పిల్లల్ని కంటూపోతే.. 30 ఏళ్ల తర్వాత తమిళనాడు జనాభా పెరిగి, అపుడు జరిగే పునర్విభజనలో తమ రాష్ట్రానికి లోక్సభలో అధిక ప్రాతినిధ్యం లభిస్తుందన్నది ఆయన ఆలోచనగా కనిపిస్తోంది. తమిళనాడుకు న్యాయం జరగాలన్న ఆరాటంలో ఆయన కొన్ని వాస్తవాలను విస్మరిస్తున్నారు. రాబోయే 30 ఏళ్లల్లో మిగతా రాష్ట్రాలతోపాటు ఉత్తర, మధ్య భారతదేశ రాష్ట్రాల్లో అదే దామాషాలో లేదా అంతకుమించి జనాభా పెరగదన్న గ్యారంటీ ఏమి లేదు. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించకపోతే, మిగతా రాష్ట్రాలు మాత్రం నియంత్రణ పాటిస్తాయా? అలాంటి ఆలోచన చేయడంలో ఔచిత్యం కనపడదు. పైగా, అధిక సంతానం వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలు చితికిపోవడం అనుభంలో ఉన్న చేదువాస్తవం. పెరిగే జనాభాకు అనుగుణంగా తగిన విద్య, ఆరోగ్యం, ఉపాధి, నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. ఒక సమస్యను పరిష్కరించడానికి మరో సమస్యను సృష్టించడం అశాస్త్రీయం, అవివేకం. స్టాలిన్ సూచనను ఆ రాష్ట్ర ప్రజానీకం సీరియస్ గా పరిగణనలోకి తీసుకొంటారని భావించలేము గానీ, బాధ్యత గల పదవుల్లో ఉన్న వారు ఏ అంశంలోనైనా మంచీచెడులను బేరీజు వేసుకొని స్పందిస్తేనే మంచిది. నిజానికి, ఇప్పటికీ తమిళనాడుతో సహా దేశంలోని అనేక రాష్ట్రా ల్లో ఇంకా అబార్షన్లు, భ్రూణహత్యలు శీఘ్రంగా జరుగుతూనే ఉన్నాయి. ఆడ మగ జనాభా నిష్పత్తిలో సమతుల్యత లోపించడానికి లింగ వివక్షే కారణం. ఈ సమస్యపై ప్రభుత్వాలు తక్షణం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. కొన్ని సామాజిక వర్గాలలో పెళ్లీడుకొచ్చిన అబ్బాయిలకు అమ్మాయిలు దొరకడం లేదన్నది కూడా పచ్చి నిజం. 1976 నుంచి 543 స్థానాలు గలిగిన లోక్సభలో దక్షిణాది రాష్ట్రాలకు లభిస్తున్న ప్రాతినిధ్యం ఉత్తరాదితో పోలిస్తే తక్కువే అయినప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధిలో వేగంగా పురోగతి సాధించిన వాస్తవాన్ని కూడా విస్మరించలేము. అదేవిధంగా కేంద్రం ద్వారా అత్యధికంగా నిధులు పొందుతున్న బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం యువత దక్షిణాది రాష్ట్రాలకు వలసలు వస్తున్నారు. లోక్సభలో అధిక ప్రాధాన్యత ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను ఆ రాష్ట్రాలు సద్వినియోగం చేసుకోలేకపోతున్నాయి. ఇక, దేశంలో నగరీకరణ, పట్టణీకరణ పెరగడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య తగ్గి నగరాలు, పట్టణాల్లో జనసాంద్రత పెరిగిపోయింది. ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం వంటి కార్పొరేషన్ల పరిధిలోని నియోజకవర్గాలలో జనాభా సంఖ్య అధికంగ ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య తక్కువగా ఉంది. అందువల్ల పునర్విభజన శాసనసభ నియోజక వర్గాల స్థాయిలో కూడా చేపట్టవలసిన అవసరం కనబడుతున్నది. పునర్విభజన అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా సామాజిక, ఆర్థిక కోణంలో నుంచే చూడాలి. ఈ అంశాన్ని పరిష్కరించడానికి శాస్త్రీయపరమైన మర్గాన్ని అన్వేషించాలి. లోక్సభలో విస్తృతమైన సంప్రదింపులు జరపాలి. చట్టసభలలో ప్రాతినిధ్యంలేని రాజకీయ పార్టీల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించడానికి అఖిలపక్షాన్ని పిలవాలి. ఎంతో సున్నితమైన ఈ సమస్యకు శాస్త్రీయపరమైన ముగింపు లభించాల్సిన అవసరం ఉంది.

# గాజా, ఇజ్రాయెల్, ఉక్రెయిన్-రష్యా యుద్ధాల్లో ఐక్యరాజ్యసమితి అసమర్థత

ప్రపంచ శాంతి, భద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగిన ఐక్యరాజ్యసమితి ఇటీవల అనేక ప్రధాన అంతర్జాతీయ సంక్షోభాలను సమర్థవంతంగా పరిష్కరించలేకపోయింది. ముఖ్యంగా గాజా మరియు ఇజ్రాయెల్ మధ్య ఉధృతంగా సాగుతున్న యుద్ధం, ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం విషయంలో ఐక్యరాజ్యసమితి చర్యలు నిస్సహాయంగా మారిపోయాయి. ఈ రెండు ఘటనల్లోను ఐక్యరాజ్య సమితి గౌరవం, ప్రభావం తీవ్రమైన అనుమానాలకు గురైంది.గాజా విషయంలో హమాస్ ఆకస్మిక దాడి, అనంతరం ఇజ్రాయెల్ చేపట్టిన ప్రతిదాడులు వేలాది మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్నాయి.

యుద్ధ నేరాలు, మానవతా పరమైన ఉల్లంఘనలపై ఐక్యరాజ్యసమితి ఖచ్చితమైన, ప్రభావవంతమైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. భద్రతా మండలి లో అమెరికా, ఇతర శక్తివంతమైన దేశాలు తమ స్వప్రయోజనాల కోసం నిర్ణయాలను అడ్డుకోవడం వల్ల గాజాలో మానవతా సంక్షోభం మరింత తీవ్రతరం అయింది.ఇజ్రాయెల్పై తక్షణ కాల్పుల విరమణ విధించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అమెరికా వంటి శక్తివంతమైన దేశాలు తమ మిత్రదేశానికి మద్దతుగా వ్యవహరించడం వల్ల ఐక్యరాజ్యసమితి చర్యలు నిరర్థకంగా మారాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలపై బాంబుల వర్షం కురిసినా, ప్రపంచం ఎదుట దృశ్యమానమైన ఈ క్రూరత్వాలను నిరోధించేందుకు ఐక్యరాజ్యసమితి ఏమీ చేయలేకపోయింది.ఇంకా ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి వస్తే, 2022లో ప్రారంభమైన ఈ యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధాన్ని ఆపేందుకు ఐక్యరాజ్యసమితి చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయి. అమెరికా, యూరోప్ ఉక్రెయిన్కు మద్దతు అందించడమే కాకుండా, ఆయుధ సరఫరా ద్వారా యుద్ధాన్ని మరింత ముదిర్చాయి. రష్యా అణు భయోత్పాతాన్ని ఉపయోగించుకుంటూ ముందుకు సాగుతుండగా, ఐక్యరాజ్యసమితి కేవలం తీర్మానాలు పాస్ చేయడం, నిరసనలు వ్యక్తం చేయడం తప్ప అసలు చర్యల్లో దిగలేదు.ఈ రెండు సంఘటనలు స్పష్టంగా చూపిస్తున్న విషయం ఏమిటంటే, ఐక్యరాజ్యసమితి శాంతి కోసం నిజమైన చర్యలు తీసుకునే శక్తిని కోల్పోయింది. భద్రతా మండలి శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్డమ్ లాంటి దేశాలు తమ స్వప్రయోజనాల కోసం ఐక్యరాజ్యసమితిని ఒక బాణంగా ఉపయోగించుకుంటున్నాయి. వీటికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా, వీటిలో ఏదో ఒక దేశం అడ్డుకట్ట వేసేస్తుంది.

అప్పన్న గొనప
9440733620

# బిజినెస్

## గ్లోబల్ టెక్నాలజీలను ప్రారంభించిన సియట్

ముంబై : ప్రముఖ భారతీయ టైర్ తయారీదారు సియట్ తన స్పోర్ట్ డ్రైవ్ శ్రేణి కోసం మూడు అధునాతన టైర్ ఆవిష్కరణలను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది అల్ట్రా-హై పెర్ఫార్మెన్స్ మరియు లగ్జరీ ఫోర్-వీలర్ సెగ్మెంట్లో తన ఉనికిని మరింత బలోపేతం చేసింది. ఈ లాంచ్ లతో, సిఎఎల్ఎం టెక్నాలజీతో 300 కెఎంపిహెచ్ కంటే ఎక్కువ వేగాన్ని నిర్వహించగల సామర్థ్యం గల రన్-ఫ్లాట్ టైర్లు మరియు 21-అంగుళాల. ఎడ్ ఆర్ -రేటెడ్ టైర్లను ఉత్పత్తి చేసిన మొదటి భారతీయ టైర్ తయారీదారుగా CEAT నిలిచింది, ఇది భారతదేశ ఆటోమోటివ్ తయారీ సామర్థ్యాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. జర్మనీలోని ప్రముఖ అంతర్జాతీయ ఆటోమోటివ్ సౌకర్యాల వద్ద కఠినంగా పరీక్షించబడింది, సియట్ తాజా ఆఫర్‌లు పనితీరు మరియు భద్రత యొక్క అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉన్నాయి. ఆవిష్కరణ సందర్భంగా యట్ ఎంఒడి మరియు సిఈఓ, అర్నాబ్ బెనర్జీ మాట్లాడుతూ. "కొత్త స్పోర్ట్ డ్రైవ్ శ్రేణి టైర్లు కింద, జెడ్ ఆర్ -రేటెడ్ టైర్లు, సిఎఎల్ఎం టెక్నాలజీ మరియు రన్-ఫ్లాట్ టైర్ లను విడుదల చేయడంతో సియట్, దాని స్థానాన్ని ప్రీమియమ్‌గా, సాంకేతికతతో నడిచే బ్రాండ్‌గా బలోపేతం చేస్తుంది. ఈ ఆవిష్కరణలు మా భద్రత, సౌలభ్యం మరియు పనితీరును మెరుగుపరుస్తుంది రన్-ఫ్లాట్ టైర్లను పరిచయం చేసిన మొదటి భారతీయ కంపెనీ, మా నాయకత్వాన్ని బలోపేతం చేసింది ఫోర్-వీలర్ టైర్ సెగ్మెంట్." అన్నారు.

## వివో వై 19 ఈ లాంచ్




వినూత్నమైన గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో మదేశంలో వివో వై 19 ఈ లాంచ్ తో దాని వై సిరీస్ పోర్ట్ ఫోలియోను విస్తరించింది. వివో వై 19 ఈ ఈ విభాగంలో అతిపెద్ద 5500 మెగాహెడ్జ్ బ్యాటరీ యునెస్కో టి7225 ఆక్టా-కోర్ ప్రాసెసర్ 4జిబి o64 జిబి నిల్వ మరియు ఐసి 646 దుమ్ము మరియు నీటి నిరోధకతతో మిలిటరీ గ్రేడ్ డ్యూరబిలిటీ11 కలిగి ఉంది వినియోగదారుల సమూహాలు మరియు ధరల పాయింట్లలో ఏఐ లక్షణాల కోసం పెరుగుతున్న డిమాండ్ను కొనసాగించడానికి స్మార్ట్ ఫోన్ వినియోగదారుల మొత్తం ఫోటోగ్రఫీ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఏఐ ఎరేస్ మరియు ఏఐ ఎన్ హాన్స్ వంటి లక్షణాలతో 13 ఎంపిడ్యూయల్ ఏఐ కెమెరాను కలిగి ఉంది.

టైటానియం సిల్వర్ మరియు మెజెస్టిక్ గ్రీన్ అనే రెండు అద్భుతమైన రంగులలో లభిస్తుంది. వివో వై 19 ఈ ధర రూ.7,999 (వర్తించే పన్నులతో సహా). మార్చి 20 నుండి స్మార్ట్ ఫోన్ ఫ్లిప్ కార్ట్, వివో ఇండియా ఇ-స్టోర్ మరియు అన్ని భాగస్వామి రిటైల్ స్టోర్ ల ద్వారా కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది.

## సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి

### సెన్సెక్స్ 899, నిఫ్టీ 283 పాయింట్లు చొప్పున లాభడ్డాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ లాభాల పరుగు కొనసాగుతోంది. బెంచ్ మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచినప్పటికీ.. ఈ ఏడాది రెండుసార్లు కీలక రేట్ల కోత ఉంటుందని సంకేతాలివ్వడం మన మార్కెట్లకు బూస్ట్ ఇచ్చినట్లయ్యింది. దీంతో సెన్సెక్స్ ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ కూడా 23,200 స్థాయిని దాటింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు మాత్రం స్వల్ప స్థాయిలోనే కదలాడాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్ల మేర పెరిగి రూ.408 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 75,917.11 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,449.05) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,456.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 899.01 పాయింట్ల లాభంతో 76,348.06వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 283.05 పాయింట్ల మేర లాభంతో 22,190.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3049 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవే..**

- అందరూ ఊహించినట్లే ఫెడ్ ఈ సారి వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచింది. అయితే, ఈ ఏడాది రెండు సార్లు కోత ఉంటుందని ప్రకటించడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే డాలర్‌తో పాటు, అక్కడి బాండ్ రాబడులు కూడా తగ్గుతాయి. ఇలాంటి సందర్భాల్లో భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపు విదేశీ మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంటుంది.



- దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడంలో ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు కూడా కీలక భూమిక పోషించాయి. ఈ ఏడాది దాదాపు 16 శాతం మేర పతనమైన నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఇవాళ దాదాపు 2 శాతం మేర రాణించింది.
- నిన్నటి అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఇతర ప్రపంచ మార్కెట్లు లాభాల్లో కదలాడాయి. దీంతో మన మార్కెట్లూ అదే బాటలో పయనించాయి. ఓ వైపు ట్రంప్ వాణిజ్య భయాలు ఉన్నా.. రేట్ల కోత ఉంటుందని సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు ఫెడ్ ఊపిరిపోసింది.
- అమెరికాలో బాండ్ రాబడులు, డాలరు ఇండెక్స్ బలహీన పడడం కూడా మన మార్కెట్లకు పాజిటివ్‌గా మారింది. పదేళ్ల బాండ్ రాబడులు 4.24 శాతానికి చేరగా.. డాలర్ ఇండెక్స్ 103.36 చేరడం మన మార్కెట్లకు నిధులు ప్రవాహానికి వీలు కల్పించినట్లయ్యింది.

## గృహనిర్మాణానికి ప్రాధాన్యం

### నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్ ఎండి శిశిర్ బైజల్



"తెలంగాణ 2025-26 బడ్జెట్ మౌలిక సదుపాయాలు మరియు గృహనిర్మాణానికి ప్రాధాన్యత నిస్తుంది, రియల్ ఎస్టేట్ వృద్ధికి కీలకమైన డ్రైవర్లను బలపరుస్తుంది. ఓఆర్ఆర్ వెంట శాటిలైట్ టౌన్‌షిప్‌ల ద్వారా సరసమైన గృహాల యొక్క ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కొత్త రెసిడెన్షియల్ కారిడార్‌లను అన్లాక్ చేస్తుంది, తక్కువ మరియు మధ్య-ఆదాయ కొనుగోలు దారులకు అందుబాటులో ఉంటుంది అభివృద్ధిని నిషేధించడం, హైసిటి వంటి కార్యక్రమాలు కనెక్టివిటీని మెరుగుప రుస్తాయి ఫ్లైఓవర్‌లు మరియు రహదారి విస్తరణలు, 765 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉన్న రెసిడెన్షియల్ మరియు కమర్షియల్ రియల్ ఎస్టేట్‌లకు డిమాండ్‌ను పెంచుతాయి, ఇది ఏఐ సిటీ మరియు ఫార్మా హబ్ వంటి అధిక-విలువైన పరిశ్రమలను ఆకర్షిస్తుంది. విభిన్న పెట్టుబడి అవకాశాలతో అధిక-వృద్ధి రియల్ ఎస్టేట్ గమ్యం." అని వ్యాఖ్యానించారు.

## ఎయిర్ న్యూజిల్యాండ్‌తో జట్టు కట్టిన టీసీఎస్




ముంబై: ఎయిర్ న్యూజిల్యాండ్‌కి చెందిన డిజిటల్ మౌలిక సదుపాయాలను నవీకరించేందుకు, ఏఐ ఆధారిత నవకల్పనల్లో సంస్థ ముందుండేందుకు తోడ్పడేలా అంతర్జాతీయ ఐటీ సేవలు, కన్సల్టింగ్, బిజినెస్ సొల్యూషన్స్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అయిదేళ్ల భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది.ముంబైలోని టీసీఎస్ బన్యన్‌పార్క్ క్యాంపస్‌లో ఈ ఒప్పందంపై అధికారికంగా సంతకాల కార్యక్రమం జరిగింది. న్యూజిల్యాండ్ ప్రధాన మంత్రి శ్రీయుత క్రిస్టోఫర్ లక్సన్, టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, ఎయిర్ న్యూజిల్యాండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రెగ్ ఫొరాన్, టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కె. కృతివాసన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు."'అధునాతన సాంకేతికతల్లో టీసీఎస్ అనుభవాన్ని ఉపయోగించుకోవడమనేది కస్టమర్లకు మెరుగైన అనుభూతిని అందించేందుకు, కార్యకలాపాలను క్రమబద్ధీకరించుకునేందుకు, సైబర్ సెక్యూరిటీ మరియు డేటా భద్రతపై మా నిబద్ధతను పునరుద్ఘాటించేందుకు తోడ్పడుతుంది. భవిష్యత్ తరపు డిజిటల్ ఆధారిత ఎయిర్లైన్గా ఎదగాలన్న మా లక్ష్య సాధనకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుంది. 2024 సెప్టెంబర్లో మేము టీసీఎస్‌తో కలిసి పని చేయడం ప్రారంభించాం. డిజిటల్ సొల్యూషన్స్ విషయంలో వారికున్న ప్రతిభ, అనుభవం ప్రయోజనాలు మాకు కొద్ది నెలల వ్యవధిలోనే కనిపించాయి. రాబోయే రోజుల్లో మా కార్గో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లోను, మా డిజిటల్ రిటైల్ సామర్థ్యాలను మెరుగుపర్చుకోవడంలోను తోడ్పాటు అందిస్తూ టీసీఎస్ కీలక భాగస్వామిగా ఉండనుంది. మా కస్టమర్లు, అలాగే ఏవియేషన్ పరిశ్రమకు ఈ భాగస్వామ్యం ద్వారా గణనీయంగా ప్రయోజనాలు చేకూరగలవని భావిస్తున్నాం" అని ఎయిర్ న్యూజిల్యాండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రెగ్ ఫొరాన్ తెలిపారు.

## ఐక్యూ సీజీఓ కోసం దరఖాస్తుల ఆహ్వానం




హైదరాబాద్ : యువ గేమర్లకు ఇది గోల్డన్ చాన్స్ అని చెప్పవచ్చు. హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం వెతుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్ పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్ ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు.

ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రముఖ గేమింగ్ ఈవెంట్లలో బ్రాండ్కు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఐక్యూ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ నాయకత్వ బృందంతో కలిసి పని చేస్తూ.. గేమింగ్ కమ్యూనిటీతో అనుసంధానం చేసి గేమ్ ప్లే, గేమింగ్ స్టైల్, ప్రదర్శన, గేమ్ విశ్లేషణలపై విలువైన సమాచారాన్ని పంచుకునే అవకాశం పొందుతారన్నారు. ఐక్యూ తన సీజీఓకి రూ.10 లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు. యువ గేమింగ్ అభిమాన్లు ఐక్యూ అధికారిక వెబ్సైట్ ద్వారా మార్చి 30, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## 30,000 మంది మహిళల ఆర్థిక అక్షరాస్యతకు అమెజాన్ బాసట




హైదరాబాద్ : 30,000 మంది మహిళలు మరియు యువత తమ సొంత వ్యాపారాన్ని ప్రారంభించడం మరియు వారి ఆర్థిక నిర్వహణ గురించి తెలుసుకోవడానికి సహాయపడటానికి అమెజాన్ ఇండియా మూడు సంవత్సరాల కార్యక్రమం "ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఫర్ ఎనేబుల్ మెంట్"ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం స్థిరమైన జీవనోపాధి కోసం ఆవిష్కరణలను ఇంక్యుబేట్ చేయడంపై దృష్టి సారించే జీవనోపాధి మద్దతు సంస్థ అయిన యాక్సెస్ డెవలప్‌మెంట్ సర్వీసెస్‌తో కలిసి నడుస్తుంది. అమెజాన్ సహ-సృష్టించి నిధులు సమకూర్చిన ఈ చొరవ హర్యానా, ఉత్తరప్రదేశ్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలలో నడుస్తుంది. మార్చి 20, 2025న గురుగ్రామ్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురుగ్రామ్‌లోని అభివృద్ధి శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ మరియు రూరల్ డెవలప్మెంట్ & సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ అధికారులు సహా కీలక భాగస్వాములు సమావేశమయ్యారు, వారు వ్యవస్థాపకుల అభివృద్ధిలో అవకాశాలు మరియు సవాళ్లను చర్చించారు.

మహిళా వ్యవస్థాపకతపై దృష్టి సారించి, ఈ కార్యక్రమం నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాల ద్వారా 3,000 మంది వరకు వ్యవస్థాపకులకు వ్యాపార అభివృద్ధి శిక్షణ మరియు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా, ఈ కార్యక్రమం స్మార్ట్‌ఫోన్ వినియోగంపై దృష్టి సారించే 24,000 మంది పాల్గొనేవారికి డిజిటల్ అక్షరాస్యత శిక్షణను అందించాలని, 22,000 మంది వరకు వ్యక్తులకు డిజిటల్ చెల్లింపు ప్లాట్ఫామ్ శిక్షణను సులభతరం చేయాలని యోచిస్తోంది.

ఏక్సెస్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ సిఈఓ విపిన్ శర్మ మాట్లాడుతూ, "భారతదేశం ఆర్థిక స్థితిస్థాపకతను అన్లాక్ చేయడానికి మరియు దాని $5 ట్రిలియన్ ఆకాంక్షను సాధించడానికి మహిళా వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం చాలా ముఖ్యం. అమెజాన్‌తో మా 'ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ ఫర్ ఎనేబుల్‌మెంట్' చొరవ కీలకమైన అంతరాలను తగ్గించడం, మహిళలు మరియు యువతను నైపుణ్యాలు, ఆర్థికం మరియు డిజిటల్ సాధనాలతో సన్నద్ధం చేయడం, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. కలిసి, మనం మహిళలు నేతృత్వంలోని సంస్థల తరంగాన్ని ఉత్ప్రేరకపరచవచ్చు, స్థిరమైన వృద్ధిని నడిపించవచ్చు, కొత్త అవకాశాలను అన్‌లాక్ చేయవచ్చు మరియు మరింత సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ కోసం లింగ డివిడెండ్‌ను ఉపయోగించుకోవచ్చు." అని అన్నారు.

## టాటా హిటాచీ ఈఎక్స్ 350 ఎల్ సి ప్రైమ్ విడుదల



టాటా హిటాచీ సగర్వంగా తన సరికొత్త ఆవిష్కరణ, ఈఎక్స్ 350 ఎల్ సి ప్రైమ్ ఎక్స్ కవేటర్ ను ప్రారంభించింది. టాటా హిటాచీ పోర్ట్ ఫోలియోకు ఈ కొత్త జోడింపు దాని అధునాతన ఫీచర్లు మరియు మెరుగైన పనితీరు సామర్థ్యాలతో నిర్మాణ సామగ్రి పరిశ్రమలో బెంచ్ మార్క్ ను సెట్ చేస్తుంది. ఈ లాంచ్ మార్చి 19న, టాటా హిటాచీ సీనియర్ మేనేజ్ మెంట్ మరియు రీకాన్ టెక్నాలజీస్ (అధీకృత డీలర్ పార్టనర్) సమక్షంలో జరిగింది.

ఈఎక్స్ 350 ఎల్ సిప్రైమ్ లాంచ్ సందర్భంగా, టాటా హిటాచీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ్ చతుర్వేది ఇలా అన్నారు: "ఇన్నోవేషన్, ఎఫిషియన్సీ మరియు కస్టమర్-సెంట్రిక్ సొల్యూషన్స్ పై మా నిరంతర దృష్టి ఫలితంగా ఈఎక్స్ 350 ఎల్ సిప్రైమ్ ఉంది. ఈ ఎక్స్ కవేటర్ పరిశ్రమ ప్రమాణాలను పునర్నిర్వచించటానికి మరియు ప్రతి ఉన్నతమైన ఉత్పాదకతను అందించడానికి రూపొందించబడింది. ప్రాజెక్ట్ అని వివరించారు. టాటా హిటాచీ యొక్క అసలైన విడిభాగాలు, వ్యూహాత్మకంగా ఉన్న గిడ్డంగులు మరియు త్వరితగతిన అమ్మకాల తర్వాత మద్దతు కోసం ఫీల్డ్ డయాగ్నస్టిక్ వాహనాలతో కస్టమర్ మనశ్శాంతి హామీ ఇవ్వబడుతుంది.

మొత్తానికి, ఈఎక్స్ 350 ఎల్ సి ప్రైమ్ దాని పనితీరు, ఇంధన సామర్థ్యం మరియు పొదుపుల యొక్క శక్తి మరియు వాగ్దానాలతో కస్టమర్లు తమ వ్యాపారంలో ముందంజలో ఉండటానికి సహాయపడుతుంది.

## కోటక్ మహీంద్రా అసెట్ "చోటీ సిప్"




కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ "చోటీ సిప్" సౌకర్యాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది.కోటక్‌మహీంద్రా మ్యూచువల్ ఫండ్ యొక్క అన్ని అర్హత కలిగిన పథకాలకు చోటీ సిప్ అందుబాటులో ఉంటుంది. సెబీ మరియు ఎ.ఎం.ఎఫ్.ఐ. ఇటీవల చోటీసిప్ (స్మాల్ టికెట్ సిప్)ను ప్రవేశపెట్టాయి, ఇది మరింత మంది భారతీయులను సంపద సృష్టి ప్రయాణంలోకి తీసుకురావడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది.

కె.ఎం.ఎ.ఎం.సి. మేనేజింగ్ డైరెక్టర్ నీలేష్ షా మాట్లాడుతూ, "భారతదేశ జనాభాలో దాదాపు 5.4 కోట్ల మంది ప్రత్యేక పెట్టుబడిదారులు మాత్రమే మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు - ఇది చొచ్చుకుపోవడానికి భారీ, ఉపయోగించబడని అవకాశాన్ని వదిలివేస్తుంది మరియు భారతీయ పొదుపుదారులను ఆర్థిక స్వేచ్ఛకు దగ్గరగా తీసుకువస్తుంది. కొత్త పెట్టుబడిదారులను తీసుకురావడానికి మరియు వారి మ్యూచువల్ ఫండ్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు (సిప్‌లు) ఒక అద్భుతమైన మార్గం. చోటి సిప్ ప్రారంభంతో, ఒక కొత్త పెట్టుబడిదారుడు కనీసం రూ. 250తో వారి సంపద సృష్టి ప్రయాణాన్ని ప్రారంభించవచ్చు. దీనిని మనం 'చోటి రకం - బడా కదం' (స్వల్ప పెట్టుబడి - పెద్ద అడుగు) అని పిలవవచ్చు" అని అన్నారు.

ఈ చొరవ కొత్త పెట్టుబడిదారులు సిప్ ద్వారా కనిష్టంగా రూ.250తో పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. "చోటీ సిప్" (చిన్న సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్) వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటంటే, ప్రవేశ అడ్డంకిని తగ్గించడం ద్వారా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అనేక మంది వినియోగదారులకు, ముఖ్యంగా మొదటిసారి పెట్టుబడిదారులకు మరింత అందుబాటులోకి తీసుకురావడం. పెట్టుబడిదారుడు ఇదివరకు, పరిశ్రమ స్థాయిలో ఏవైనా మ్యూచువల్ ఫండ్లలో(సిప్ లేదా లంప్సమ్) పెట్టుబడి పెట్టి ఉండకూడదు. పెట్టుబడిదారుడు గ్రోత్ ఆప్షన్లో పెట్టుబడి పెట్టాలి మరియు నెలవారీగా కనీసం 60 వాయిదాలకు కట్టుబడి ఉండాలి. వాయిదాల చెల్లింపు ఎన్.ఎ.సి.హెచ్. లేదా యు.పి.ఐ. ఆటో-పే ద్వారా మాత్రమే చేయాలి.

## తిరుపతిలో నాల్గవ స్టోర్‌ను ప్రారంభించిన ట్రెండ్స్




తిరుపతి:భారతదేశంలో అతిపెద్ద మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న దుస్తులు మరియు ఉపకరణాల స్పెషాలిటీ గొలుసు రిలయన్స్ రిటైల్, ట్రెండ్స్, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని తిరుపతి జిల్లా, తిరుపతి పట్టణంలో తన నాల్గవ స్టోర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ట్రెండ్‌లు భారతదేశంలో ఫ్యాషన్‌ను నిజంగా ప్రజాస్వామ్యం చేస్తున్నాయి, దాని పరిధిని బలోపేతం చేయడం మరియు భారతదేశంలోని వినియోగదారులతో కనెక్ట్ అవ్వడం ద్వారా - మెట్రోలు, మినీ మెట్రోలు, టైర్ 1, 2 పట్టణాలు మరియు ఆ తర్వాత భారతదేశానికి ఇష్టమైన ఫ్యాషన్ షాపింగ్ గమ్యస్థానం.

తిరుపతిలోని ఈ 16457 చదరపు అడుగుల ట్రెండ్స్ స్టోర్ ఆధునిక రూపాన్ని మరియు వాతావరణాన్ని కలిగి ఉంది, ఇది ఈ ప్రాంతం లోని వినియోగదారులకు సంబంధించిన అద్భుతమైన నాణ్యత మరియు ఫ్యాషన్ వస్తువులను కలిగి ఉంది మరియు ధరలకు సరసమైనది మరియు డబ్బుకు అధిక విలువగా కనిపిస్తుంది. ఈ పట్టణంలోని కస్టమర్‌లు అత్యాధునిక మహిళల దుస్తులు, పురుషుల దుస్తులు, కిడ్స్ వేర్ & ఫ్యాషన్ ఉపకరణాలు, ఆనందకరమైన ధరలకు షాపింగ్ చేసే ప్రత్యేకమైన మరియు అద్భుతమైన అనుభవం కోసం ఎదురుచూడవచ్చు.

## హైదరాబాద్‌లో పీబీ పార్ట్‌నర్స్ సంవాద్



పాలసీబజార్ పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్ విభాగానికి చెందిన పీబీ పార్ట్‌నర్స్ ఇటీవల హైదరాబాద్‌లో సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇది ముక్త చర్చలు, సహకార నిబద్ధతకు ఏజెంట్ భాగస్వాములు మరియు ఉద్యోగుల మధ్య అర్థవంతమైన సంబంధాలను పెంపొందించేందుకు రూపొందించిన కార్యక్రమం. దీని ద్వారా సంబంధాలను మెరుగుపరచడం, సేవా నైపుణ్యాన్ని బలోపేతం, సమిష్టి విజయాన్ని సాధించడంలో పీబీ పార్ట్నర్స్ అంకితభావంతో కూడిన నిబద్ధతను చాటి చెబుతుంది.

హైదరాబాద్లో అన్ని వ్యాపార విభాగాల నుంచి సుమారు 60 మంది టాప్ ఏజెంట్ భాగస్వాములు, ఉద్యోగుల అద్భుతమైన సమావేశాన్ని సంవాద్ సాధ్యం చేసింది. ఈ కార్యక్రమంలో పీబీ పార్టనర్స్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ సరిన్, ఆరోగ్య బీమా జాతీయ అమ్మకాల అధిపతి నీరజ్ అధాన, మోటార్ బీమా జాతీయ అమ్మకాల అధిపతి అమిత్ భడోరియా, కమర్షియల్ లైన్స్ ఇన్సూరెన్స్ జాతీయ అమ్మకాల అధిపతి రోహితాశ్వ మిశ్రా మరియు పీబీ పార్టనర్స్ జీవిత బీమా సేల్స్ అసోసియేట్ డైరెక్టర్ రాహుల్ మహేష్ మిశ్రా వంటి వ్యాపార నాయకులు సదస్సులో పాల్గొన్నారు.

"హైదరాబాద్‌లో నిర్వహించిన సంవాద్ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించింది. ప్రతి ఏజెంట్ భాగస్వామి తన స్వరాన్ని వినిపించేందుకు, ముఖ్యమైన సహకారాన్ని అందిస్తున్న మా నిబద్ధతను ప్రతిబింబించే చొరవ ఇది. ఈ చొరవ మా ఆవిష్కరణను, శ్రేష్ఠత ప్రయాణంలో ఒక ముందడుగు. దేశవ్యాప్తంగా ఉన్న మా ఏజెంట్ భాగస్వాములు, ఉద్యోగులతో అనుసంధానం కావడం ద్వారా, పరస్పర వృద్ధిని, విజయాన్ని కొనసాగిస్తూనే, వారి అవసరాలకు అనుగుణంగా పరిష్కారాలను రూపొందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని పీబీ పార్ట్నర్స్ సహ వ్యవస్థాపకుడు ధృవ్ సరిన్ పేర్కొన్నారు.

## మౌంజారో® (టిర్జెపటైడ్)ను ఆవిష్కరించిన లిల్లీ




సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుండి మార్కెటింగ్ అధీకృతను పొందిన తర్వాత, మౌంజారో®ను సింగిల్-డోస్ వయల్ ప్రెజెంటేషన్లో ప్రారంభించినట్లు ఎలి లిల్లీ అండ్ కంపెనీ (ఇండియా) నేడిక్కడ ప్రకటించింది. ఇది ఊబకాయం, అధిక బరువు, టైప్ 2 డయాబెటిస్కు ఈ తరహాలో మొట్టమొదటి చికిత్స. ఇది గ్లూకోజ్-ఆధారిత ఇన్సులినోట్రోపిక్ పాలీపెప్టైడ్ మరియు గ్లూకాగాన్ లాంటి పెప్టైడ్-1) హార్మోన్ గ్రాహకాలను యాక్టివేట్ చేస్తుంది. కనీసం ఒక బరువు-సంబంధిత సహ- పరిస్థితి ఉన్న సందర్భంలో, 30 కిలోల/మీ2 లేదా అంతకంటే ఎక్కువ ప్రారంభ బాడీ మాస్ ఇండెక్స్ (ఊబకాయం) లేదా 27 కిలోల/మీ2 లేదా అంతకంటే ఎక్కువ (అధిక బరువు) ఉన్న పెద్దలలో దీర్ఘకాలిక బరువు నిర్వహణ కోసం తగ్గిన కేలరీల ఆహారం మరియు పెరిగిన శారీరక శ్రమకు అనుబంధంగా మౌంజారో® సూచించబడుతుంది. టైప్2 డయాబెటిస్ మెల్లిటస్ ఉన్న పెద్దలలో గ్లైసెమిక్ నియంత్రణను మెరుగుపరచడానికి మౌంజారో® ఆహారం మరియు వ్యాయామానికి అనుబంధంగా కూడా సూచించబడుతుంది.

"భారతదేశంలో స్థూలకాయం, టైప్2 డయాబెటిస్ అనే ద్వంద్వ భారం ఒక ప్రధాన ప్రజారోగ్య సవాలుగా వేగంగా ఉద్భవిస్తోంది. ఈ వ్యాధులపై అవగాహనను ప్రోత్సహించడానికి, నివారణ మరియు నిర్వహణను మెరుగుపరచడానికి ప్రభుత్వం, పరిశ్రమలతో సహకరించడానికి లిల్లీ కట్టుబడి ఉంది" అని లిల్లీ ఇండియా ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ విన్సెలో టక్కర్ అన్నారు.

"భారతదేశంలో ఊబకాయం, మధుమేహంతో బాధపడుతున్న ప్రజల జీవితాన్ని మెరుగుపరచాలనేదే మా లక్ష్యం,వినూత్న ఔషధాల పరిచయంను వేగవంతం చేయాలనే మా ప్రయత్నాలలో ప్రతిబింబిస్తుంది.

మౌంజార్తో ఆవిష్కరణ ఈ ఆశయ సాధనకు మా నిరంతర మద్దతును, ఆరోగ్యకరమైన దేశం అనే మా ఉమ్మడి దార్శనికతను ప్రదర్శిస్తుంది" అని అన్నారు.

## రియల్ మీ పి3 ఆల్ట్రా 5జి - పి3 5జి లాంచ్



న్యూడిల్లీ : రియల్ మీ అనేది భారత యువతలో అత్యంత పేరు గాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది రియల్ మీ పి3 సిరీస్ 5జి యొక్క రెండవ లైన్ అప్‌ని గర్వంగా పరిచయం చేసింది. అది ముఖ్యంగా ఇండియా కోసం డిజైన్ చేయబడి నది. రియల్ మీ పి3 అల్ట్రా 5జి మరియు రియల్ మీ పి3 5జి యొక్క లైన్‌అప్ ఎక్కడ చూడని ఆధునీకరణని భారత వినియోగదారులకు అందిస్తుంది.బలమైన పనితీరు, ఇబ్బంది లేని మల్టీ ట్యాస్కింగ్ మరియు ఆపలేని గేమింగ్ అనుభవం పి3 సిరేశ్ 5జి యొక్క కొత్త మైలురాళ్ళని మధ్య రేంజ్ విభాగంలో సెట్ చేస్తాయి మరియు అవి విభాగంలో మొదటి ఆధునీకరణ ని వినియోగదారుని అనుభవంతో మెరుగుపరుస్తాయి. "రియల్ మీ పి3 అల్ట్రా 5జి మరియు రియల్‌మీ పి3 5జి అనే రెండు స్మార్ట్ఫోన్‌లు ఏఐ అందిం చేపనితీరుని, ఎలాంటి ఇబ్బంది లేని మల్టీ టాస్కింగ్ మరియు ఆపలేని గేమింగ్ అనుభవాన్ని అందిం చడానికి పరిచయం చేయబడ్డాయి.

రియల్ మీ పి3 అల్ట్రా 5జి ప్రకాశవం తమైన రంగులు మార్చే ఫైబర్‌తో ప్రపంచంలో మొదటి ప్రపంచంలో మొదటి మీడియా టెక్ డిమెన్సిటీ 8350 అల్ట్రా చిప్ సెట్‌తో ఎక్కడా చూడని వేగాన్ని మరియు ఆధునీకరణ ని అందిస్తాయి. ఇది మాత్రమే కాకుండా రియల్ మీ పి3 5జి భారత దేశంలో మొదటి స్నేప్ డ్రేగన్ 6 జెన్ 4 చిప్సెట్‌తో పాటు పెద్ద బ్యాటరీ మరియు టాప్ టైర్ వాటర్ ప్రూఫింగ్‌ని అందిస్తాయి.

అది మన్నిక మరియు పొదుపుతో తయారు చేయబడ్డాయి. రెండు పరికరాలు తరివాట స్థాయి ఏఐ, శక్తివంతమైన గేమింగ్ మరియు సాటిలేని వినియోగదారుని అనుభవాన్ని వినియోగదారులకు అందిస్తుంది". లాంచ్ గురించి మాట్లాడుతూ రియల్ మీ వ్యాఖ్యాత ఇలా అన్నారు.

## నిద్ర సంబంధిత రుగ్మతలను ఎదుర్కొంటున్న వారు 53 శాతం




ప్రపంచ నిద్ర దినోత్సవానికి ముందస్తుగా, 10 నగరాల్లోని భారతీయ నివాసాల్లో నిద్రకు సంబంధించిన దినచర్య అలవాట్లను అర్థం చేసుకునేందుకు యుగోవ్ మరియు అమెజాన్ అలెక్సానిర్వహించిన ఒక సమీక్షకు సంబంధించిన అంశాలను విడుదల చేశాయి. స్థిరమైన నిద్ర వేళల్ని దినచర్యలో భాగంగా అనుసరించనప్పుడు తాము నిద్ర సంబంధిత సమస్యలను ఎదుర్కొన్నామని సమీక్షకు స్పందించిన వారిలో 53% మంది తెలియజేశారని సర్వే సూచిస్తోంది.

పెద్దలు నిద్ర వేళకు సంబంధించిన దినచర్యలను చురుకుగా అనుసరిస్తారని అధ్యయనం మరింత అంచనా వేస్తుంది - సమీక్షకు స్పందించిన వారిలో 54% మంది సాధారణ నిద్ర దినచర్యను అనుసరించినప్పుడు నిద్రలో గణనీయమైన మెరుగుదలను చూశారు.స మీక్షకు స్పందించిన వారిలో 52% మంది స్థిరమైన నిద్రవేళను, నిద్రకు ముందు కొన్ని అలవాట్లను అనుసరిస్తున్నారు.

సమీక్షకు స్పందించిన వారిలో 86% మంది నిత్యం రాత్రి 8 గంటల నుంచి తమ నిద్రవేళ దినచర్యను ప్రారంభిస్తుండగా, వీరిలో 53% మంది రాత్రి 10.30 అనంతరం నిద్రకు ఉపక్రమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సమీక్షకు స్పందించిన వారిలో తమ దిన చర్యలలో కీలక భాగంగా వీడియో కంటెంట్ చూడటం (63%), కుటుంబం, స్నేహితులతో కలిసి కాలం వెళ్లదీయడం (59%), పాడ్‌కాస్ట్‌లు, సంగీతం లేదా ఆడియో బుక్ లను ఆలకించడం (58%) మరియు సోషల్ మీడియా యాప్ల స్క్రోలింగ్ (57%) ఉన్నాయి.

జంటలు మాత్రమే ఉన్న కుటుంబాలు తమ నిద్రవేళ దినచర్యలో భాగంగా ఈ కార్యకలాపాలను అనుసరిస్తుండగా, అన్ని ఇతర గృహ రకాలలో ఇదే తరహా విధానాన్ని ఎక్కువగా అనుసరిస్తున్నారు. సమీక్షకు స్పందించిన ప్రతి ఇద్దరిలో ఒకరు తమ నిద్ర దినచర్యలను నిర్ణయించుకునేందుకు వాయిస్ అసిస్టెంట్లను ఉపయోగిస్తారు- 25-34 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారితో పోలిస్తే 35-45 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తులు వాయిస్ అసిస్టెంట్‌లను వినియోగిస్తున్నారు. అలలెక్సా యాప్ ద్వారా తమ నిద్రవేళ దినచర్యను సులభంగా సెటప్ చేసుకోవచ్చు. దానిని వారి నిర్దిష్ట అవసరాలు, ప్రాధాన్యతలకు అనుకూలీకరించవచ్చు" అని అలెక్సా ఇండియా కంట్రీ మేనేజర్ టీనా సిదానా వివరించారు.

# యూఎస్ విద్యాశాఖ మూసివేత

● ఆ దిశగా అడుగులు వేస్తున్న ట్రంప్

● నేడో రేపో ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి ప్రభుత్వ వ్యయం తగ్గింపుపై దృష్టిపెట్టారు. అందులోభాగంగా విద్యాశాఖలో భారీగా ఉద్యోగాల కోతలు పెడుతోన్న ఆయన.. ప్రస్తుతం దానిని మూసివేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆ దిశగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉదారవాద భావజాలంతో విద్యాశాఖ కలుషితమైందని ఆయన భావిస్తున్నట్లు పేర్కొన్నాయి.

"విద్యాశాఖను మూసివేయడానికి, ఆ శాఖ అధికారాలను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

అదే సమయంలో అమెరికా ప్రజలకు అందుతోన్న సేవల్లో అంతరాయం లేకుండా చూసుకోవాలి" అని విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్‌ను ఉద్దేశిస్తూ ఉన్న వైట్ హౌస్ ఫ్యాక్ట్‌షీట్‌ను అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అయితే అమెరికా చట్టసభల ఆమోదం లేకుండా దానిని మూసివేయడం దాదాపు అసాధ్యమే.

అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన విషయం తెలిసిందే. దానిలోభాగంగా ఆ శాఖలోని సిబ్బందిలో సగం మందిని తొలగించే ప్రయత్నాల్లో ఉన్నామని గతంలో ప్రభుత్వం తెలిపింది.

విద్యాశాఖ మంత్రిగా లిండా మెక్ మాన్ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజుల్లోనే ఆ పని మొదలుపెట్టారు. "ట్రంప్ నాకు ఇచ్చిన ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. విద్యాశాఖను మూసివేసేందుకు మేం కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల్సి ఉంటుందని తెలుసు. కానీ ఇప్పుడు తీసుకున్న నిర్ణయం అవసరానికి మించి ఉన్నవారిపై కత్తెరవేయడం కిందికే వస్తుంది" అని లిండా ఇటీవల పేర్కొన్నారు. విద్యాశాఖను తొలగించి, దానిని రాష్ట్రాలకు అప్పగిస్తానని చెప్పారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో 4,100 మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో 600 మంది స్వచ్ఛందంగా పదవీవిరమణ చేయడానికి ముందుకొచ్చారు.



# 2026 నాటికి మావోయిస్టు రహితంగా భారత్

**ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్లపై అమిత్ షా స్పందన**

దిల్లీ: ఛత్తీస్‌గఢ్లో జరిగిన కాల్పుల్లో 22 మావోయిస్టులు మృతి చెందిన ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. "అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈనాడు మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్, కాంకెర్లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపూర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అంద్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి



అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

# భారత్‌లో సీఐఏ రహస్య స్థావరాలు

**వెల్లడించిన కెన్నడీ ఫైల్స్..!**




న్యూఢిల్లీ : భారత్‌లో అమెరికా ఒకప్పుడు రహస్యంగా సీఐఏ స్థావరాలను నిర్వహించింది. ఆ దేశ మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ హత్యకు సంబంధించిన కీలకమైన ఫైల్స్‌ను తాజాగా ట్రంప్ సర్కారు బహిర్గతం చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రష్యాకు చెందిన ఆర్టీ మీడియా హౌస్ ఆ వివరాలను వెల్లడించే పత్రాన్ని ఎక్స్ లో పోస్టు చేసింది. భారత్లోని న్యూదిల్లీ, కోల్ కతాల్లో అమెరికా నిఘా సంస్థ సీఐఏకు రెండు స్థావరాలు ఉండేవని దీనిలో ఉంది. వీటిని బ్లాక్ సైట్స్ గా అభివర్ణించేవారు. అనుమానాస్పద వ్యక్తులను బంధించడంతో సహా పలు రకాల రహస్య ఆపరేషన్లకు వీటిని వినియోగిం చేవారని తెలుస్తోంది. ఇక జాబితాలో కేవలం భారత్ లోని ప్రదేశాలే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఆ నిఘా సంస్థకు గతంలో స్థావరాలున్న నగరాల పేర్లున్నాయి. వీటిల్లో పాకిస్థాన్ కు చెందిన రావల్పిండి, శ్రీలంకలోని కొలంబో, ఇరాన్ లోలోని టెహ్రాన్, దక్షిణ కొరియాలోని సియోల్, జపాన్లోని టోక్యో వంటి నగరాల పేర్లున్నాయి. గతంలో కూడా సీఐఏకు సంబంధించి భారత్ లో కార్యకలాపాలు జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. 2013లో బహిర్గతం చేసిన అధికారిక పత్రాలను ఉటంకిస్తూ ఆంగ్లవార్తా సంస్థ పీటీఐ ఓ కథనం ప్రచురించింది. గతంలో భారత ప్రభుత్వమే ఒడిశాలోని చార్బాటియా ఎయిర్ బేస్ ను వాడుకొనేందుకు అమెరికాకు అనుమతించిందన్నది దీని సారాంశం. 1962లో చైనా భూభాగంపై నిఘా కోసం సీఐఏకు చెందిన యూ–2 విమానం రీఫ్యూయలింగ్ కోసం దీనిని వాడారని పేర్కొంది. వాస్తవానికి ఆ ఎయిర్ బేస్ ను రెండో ప్రపంచ యుద్ధ సమయంలో వాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటూ జాన్ ఎఫ్ కెన్నడీ హత్య దర్యాప్తు ఫైల్స్ను విడుదల చేశారు. దీనిలో సీఐఏ పాత్రపై పలు ఆసక్తికర విషయాలు ఉన్నాయి. మొత్తం 63 వేల పేజీలు 2,200 ఫైల్స్ రూపంలో ఇవి ఉన్నాయి. అమెరికాలోని నేషనల్ ఆర్కైవ్స్ అండ్ రికార్డ్స్ అడ్మినిస్ట్రేషన్ వీటిని బహిర్గతం చేసింది. 1961లో అమెరికా 35వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జాన్ ఎఫ్.కెనడీ.. 1963 నవంబరు 22న డాలస్లో హత్యకు గురయ్యారు. కాన్వాయ్లో ఆయన ప్రయాణిస్తుండగా.. దుండగుడు వెనక నుంచి కాల్పులు జరిపాడు. కాల్పులు జరిపిన లీ హార్వే ఓస్వాల్డ్ అనే వ్యక్తిని అరెస్టు చేయగా.. కేసు దర్యాప్తు సమయంలో అతడు కూడా హత్యకు గురయ్యాడు. హార్వేను చంపిన వ్యక్తిని అరెస్టు చేసి శిక్ష వేయగా.. కొంతకాలం తర్వాత అతడు క్యాన్సర్ తో మరణించాడు. నాటినుంచి కెనడీ హత్య ఘటన రహస్యంగానే ఉంది.



# సైబర్ బ్లాక్ బెల్ట్‌పై దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ అవగాహన

**దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం " సైబర్ బ్లాక్ బెల్టా మారడం: సైబర్**

నేరస్థుల బారినుండి రక్షణకై అనుసరించవలసిన సులభమైన మార్గాలు " అనే అంశంపై ఉపన్యాసాన్ని నిర్వహించింది. విజిలెన్స్ బ్రాంచ్ సామర్థ్య నిర్మాణ చొరవలో భాగమైన "ఫోర్టిఫై లెక్చర్ సిరీస్" కింద ఇది రెండవ ఉపన్యాసం. ప్రస్తుతం రైల్వే బోర్డు విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదవిని నిర్వహిస్తున్న అనిష్ ప్రసాద్, ఐ.పి.ఎస్ ముఖ్య వక్తగా పాల్గొని సైబర్ మోసాల నెట్ వర్క్ మరియు పాటించాల్సిన జాగ్రత్తలపై ఉపన్యాసం ఇచ్చారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్‌బీ దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె. వినయన్, ఇతర సీనియర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ మోసగాళ్ల నుండి మన డేటాను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందని, దుర్వినియోగాన్ని నివారించడానికి పాస్‌వర్డ్ భద్రత తప్పనిసరి అని అన్నారు. ఈ సెషన్లో పాల్గొన్నవారు, వారి జ్ఞానాన్ని పెంపొందించడంలో మరియు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మరియు సిబ్బందికి సైబర్ నేరాలపై వారి అవగాహనను పెంచడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె. వినయన్ తన ప్రసంగంలో, రైల్వే టికెటింగ్ వంటి ప్రజా వినియోగం ఎక్కువగా ఉన్న రంగాలతో సహా అన్ని రంగాలలో ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్నందున సైబర్ భద్రత నేటి అవసరమని నొక్కి చెప్పారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (పోలీస్) అనిష్ ప్రసాద్, ఐ.ఐ.టి, బి.ఎచ్.యూ. నుండి బి.టెక్, పోలీస్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్, సైబర్‌లాలో డిప్లొమా మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లోని డిఫెన్స్ అకాడమీ నుండి చెవెనింగ్ సైబర్ సెక్యూరిటీ ఫెలోషిప్లను కలిగి ఉన్నారు. సి.బి.ఐ లో తన పదవీకాలం లో, నెట్ వర్క్ భద్రత, ఐ.సి.టి నిర్వహణ, ఇ-గవర్నెన్స్ ప్రాజెక్ట్ అమలును పర్యవేక్షించడం మొదలైన వాటి కోసం ఎస్.ఓ. పిలను రూపొందించారు.

ఉపన్యాసంలో భాగంగా, శ్రీ అనిష్ ప్రసాద్ సైబర్ నేరాల బారిన పడకుండా రక్షణకై తీసుకోవలసిన వివిధ జాగర్తలు /అంశాలను ప్రస్తావించారు. మ్యూల్ ఖాతాల నిర్వహణ, డిజిటల్ అరెస్టులు మరియు సైబర్ దాడుల నుండి రక్షణ , క్రిప్టోకరెన్సీలు మరియు నేరాలు, డార్క్ నెట్ మరియు డీప్ వెబ్ మరియు సైబర్ చట్టం వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు . వ్యక్తిగత జీవితాల్లో సైబర్ మోసాల నుండి రక్షణ, పని ప్రదేశంలో డేటా భద్రత మొదలైన వాటిపై కూడా ఆయన అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం సైబర్ భద్రతపై ప్రాధాన్యతనిస్తూ తన కార్యకలాపాల సమగ్రతను కాపాడుకోవడానికి, సున్నితమైన డేటాను రక్షించడానికి మరియు ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోవడానికి కృషి చేస్తోంది. "ఫోర్టిఫై లెక్చర్ సిరీస్" లో బాగంగా ఈరోజు జరిగిన రెండవ ఉపన్యాసంలో ప్రధానంగా అధికారులు మరియు సిబ్బందిలో సైబర్ భద్రత పట్ల అవగాహన తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుంది.

# భారత్ సుంకాలు తగ్గిస్తుందని భావిస్తున్నా

**యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

వాషింటగ్న్: అమెరికా వస్తువులపై భారత్ విధించే సుంకాల పై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తాజాగా స్పందించారు. గతంలో ఓ సందర్భంలో ఆయన మాట్లాడుతూ భారత్ పన్నులు తగ్గించేందుకు అంగీకరించిందని.. అదంతా తన ఘనతే అని చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు మాత్రం తమ వస్తువులపై విధించే వాణిజ్య సుంకాలను న్యూ ఢిల్లీ తగ్గిస్తుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

ఈ మేరకు బ్రెయిట్ బార్ట్‌న్యూస్‌తో ట్రంప్ మాట్లాడుతూ.. 'నాకు భారత్‌తో మంచి సంబంధం ఉంది. కానీ ఏకైక సమస్య ఏంటంటే.. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. భారత్ టారిఫ్‌లను గణనీయంగా తగ్గించే అవకాశం ఉన్నట్లు నేను నమ్ముతున్నాను. కానీ, ఏప్రిల్ 2 నుంచి వారెంత విధిస్తే.. మేమూ అంతే వసూలు చేస్తాం' అని ట్రంప్ అన్నారు.

**అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదన్న భారత్**

కాగా, అమెరికా ఉత్పత్తులపై సుంకాల తగ్గింపునకు ఆ దేశానికి భారత్ ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ బార్త్వాల్ పార్లమెంటరీ ప్యానెల్కు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. 'టారిఫ్ లను తగ్గించడానికి భారత్ అంగీకరించింది' అంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై ఆయన పార్లమెంటరీ కమిటీకి వివరణ ఇచ్చారు. ఈ విషయంపై ఇరు దేశాల మధ్య ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, ఆ దేశానికి ఎలాంటి హామీ ఇవ్వలేదని, ఎలాంటి ఒప్పందం జరగలేదని ఆయన తెలిపారు.

**ఏప్రిల్ 2 నుంచి భారత్పై సుంకాలు..**

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. వాణిజ్య యుద్ధానికి తెరలేపిన విషయం తెలిసిందే. భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తున్నారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే ప్రకటించారు.

అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ట్రంప్ ప్రసంగించారు. కొన్ని దేశాలు దశాబ్దాల పాటూ అమెరికాపై టారిఫ్ లు విధుస్తున్నట్లు ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. యూరోపియన్



యూనియన్, చైనా, బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఇది చాలా అన్యాయమన్నారు. భారత్ తమపై 100 శాతం కంటే ఎక్కువ టారిఫ్లు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. 'భారత్ మాపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలను వసూలు చేస్తోంది. మా ఉత్పత్తులపై చైనా సగటు సుంకం మనం వసూలు చేసే దానికంటే రెండింతలు ఎక్కువ. ఇక దక్షిణ కొరియా సగటు సుంకం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు మనకు సమయం వచ్చింది. ఏప్రిల్ 2 నుంచి ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు ఉంటాయి. ఆయా దేశాలు మన ఉత్పత్తులపై ఎంత టారిఫ్లు విధిస్తే మనమూ తిరిగి అంతే వసూలు చేస్తాం' అని ట్రంప్ స్పష్టం చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్కౌంటర్- 22మంది నక్సల్స్ హతం!



రాయ్‌పూర్: ఛత్తీస్గఢ్ బీజాపూర్ అడవులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎన్కౌంటర్లలో 22 మంది నక్సలైట్లు హతమయ్యారు. బీజాపుర్లో 18మంది, కాంకెర్ ప్రాంతంలో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎదురు కాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్కు చెందిన ఒక జవాను అమరుడైనట్లు పేర్కొన్నారు.

బీజాపుర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అంద్రి అడవుల్లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం 7గంటల నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీనష్టం వాటిల్లినట్లు అధికారులు వివరించారు. ఘటనాస్థలిలో 18 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బీజాపుర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక, ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూఎన్కౌంటర్ జరిగింది. ఇక్కడ డీఆర్జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ–నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## భారత ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా!

**ఏకపక్షంగా సెన్సార్‌షిప్‌నకు పాల్పడుతోందని ఆరోపణలు**



న్యూఢిల్లీ: ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని సోషల్ మీడియా 'ఎక్స్' భారత ప్రభుత్వంపై దావా వేసింది. ఈ మేరకు కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చట్టవిరుద్ధంగా కంటెంట్‌ను నియంత్రిస్తోందని, ఏకపక్షంగా సెన్సార్ షిప్‌నకు పాల్పడుతోందని కేంద్రంపై ఆరోపణలు చేసింది. ఐటీ చట్టం, సహ్యోగ్ పోర్టల్ నిబంధనలు తమకున్న చట్టబద్ధమైన రక్షణలను ఉల్లంఘించేలా ఉన్నాయని, ఇది తమపై అనధికారికంగా సెన్సార్ చేయడం కిందికే వస్తుందని ఎక్స్ సంస్థ తన పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం ఐటీ చట్టంలోని సెక్షన్ 79(3)(b)ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించింది. ఐటీ చట్టం ప్రకారం.. బ్లాక్ చేసిన కంటెంట్ను తొలగించకపోతే, ఎక్స్ తన చట్టబద్ధమైన రక్షణ కోల్పోయే అవకాశం ఉంటుంది. అయితే ఈ సెక్షన్ కింద కంటెంట్ బ్లాక్ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదని ఎక్స్ వాదిస్తోంది. సెక్షన్ 69Aని పక్కదారి పట్టించడానికి అధికారులు ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొంది. దేశంలో అల్లర్లు, ఘర్షణలకు కారణమయ్యే పోస్టులు, పూర్తి వివరాలు లేకుండా సృష్టించిన ఖాతాలపై నియంత్రణ విధించేందుకు సెక్షన్ 69–ఎ ప్రకారం కేంద్రానికి అధికారం ఉంటుంది. అదేసమయంలో సెక్షన్ 79(3)(b) స్పష్టమైన నియమాలు, తనిఖీలు లేకుండా అధికారులు సమాచారాన్ని బ్లాక్ చేయడానికి అధికారులు అనుమతి ఇస్తున్నారని తన పిటిషన్‌లో ప్రస్తావించిం దని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇది విస్తృతమైన సెన్సార్ షిప్‌నకు దారితీస్తోందని విమర్శలు చేసింది. ఈ దావాపై కేంద్ర ప్రభుత్వవర్గాల నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వం చట్టాన్ని అనుసరించి ముందుకెళ్తుందని, సోషల్ మీడియా సంస్థలు నిబంధనలు పాటించాల్సిందేనని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

# మోదీ-యూనస్ భేటీ కోసం బంగ్లాదేశ్ యత్నాలు..!

**థాయ్‌లాండ్ రాజధాని వేదిక అయ్యే అవకాశం**

ఢాకా : భారత ప్రధాని నరేంద్ర మోదీ, బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ ల భేటీ కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఏడు దేశాలతో కూడిన 'బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్స్టెక్) కూటమి సమావేశం సందర్భంగా వీరు చర్చలు జరిపే అవకాశం ఉంది. ఇప్పటికే ఢాకాకు చెందిన అధికారులు భారత విదేశాంగశాఖను సంప్రదించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ విదేశాంగశాఖ సలహాదారు ఎండీ తౌహిద్ హొస్సాని ఓ ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ "బిమ్స్ టెక్ సదస్సు సందర్భంగా ఇరువురు నేతల మధ్య ద్వైపాక్షిక చర్చలు ఏర్పాటుచేయడంపై.. ఇప్పటికే భారత్ తో దౌత్యపరంగా సంప్రదింపులు జరిపాం" అని పేర్కొన్నారు. ఏప్రిల్ 2–4 మధ్యలో ఈ సదస్సు థాయ్లాండ్లో జరగనుంది. మరోవైపు మహమ్మద్ యూనస్ మార్చి 28న చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో భేటీ కానున్నారు.

2024 సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ విదేశాంగశాఖ సలహాదారు ఎండీ తౌహిద్‌తో భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ చర్చలు జరిపారు. ఈసందర్భంగా ఇరుదేశాల దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకొనే అంశాన్ని ప్రస్తావించారు. నాటినుంచి ఇరుదేశాలు వివిధస్థాయిల్లో అధికారులు చర్చలు జరిపారు. డిసెంబర్ 9వ తేదీన విదేశాంగశాఖ కార్యదర్శులు భేటీ అయ్యారు.

బంగ్లాదేశ్ లోని పరిస్థితులపై ఇటీవల తమ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ చేసిన వ్యాఖ్యలపై అమెరికా స్పందించింది. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టమ్మీ బ్రూస్ మాట్లాడుతూ అమెరికా ఎలాంటి హింసనైనా..



మైనార్టీలపై వివక్షను ఖండిస్తుంది. అదే సమయంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం తీసుకొన్న చర్యలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. వాటిని తాము గమనిస్తున్నామని.. భవిష్యత్తులో కూడా ఆ దేశం వాటిని కొనసాగిస్తుందని భావిస్తున్నట్లు వెల్లడించారు.

**హెచ్–1బీ వీసాలో మార్పులు.. ఆ రికార్డులన్నీ తొలగింపు..!**

ఇటీవల భారత్ పర్యటన సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో బంగ్లా పరిస్థితుల పై అడిగిన ప్రశ్నకు గబ్బార్డ్ బదులిచ్చారు. 'బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరగడం అధ్యక్షుడు ట్రంప్నకు, ఆయన పరిపాలనకు ఆందోళన కలిగించే అంశం. దీనిపై బంగ్లా తాత్కాలిక ప్రభుత్వంతో ట్రంప్ చర్చలు ప్రారంభించారు' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె బంగ్లాపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. వాటిని బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది

# ఇదే లాస్ట్ ఛాన్స్

● హమాస్కు ఇజ్రాయెల్ వార్నింగ్!! ● గాజాపై ఇజ్రాయెల్ వైమానికి దాడులు ● దాడులలో మరో 70 మంది పైగా మృతి!



గాజా: ఇజ్రాయెల్ దాడులతో గాజాపట్టి మళ్లీ దద్దరిల్లుతోంది. రెండ్రోజులక్రితం దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయెల్ సైన్యం వాటిని మరింత విస్తరించింది. మళ్లీ భూతల దాడులు మొదలుపెట్టింది. మంగళవారం 400 మందికిపైగా చనిపోగా తాజాగా మరో 70మంది మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. బందీల విడుదలకు హమాస్ నిరాకరించినందునే మళ్లీ దాడులు జరుపుతున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ దాడులను తీవ్రమైన ఉల్లంఘనగా పేర్కొన్న హమాస్ ఇది బందీల ప్రాణాలను ప్రమాదంలోకి పడేస్తుందని హెచ్చరించింది. గాజాలో పాక్షికంగా స్వాధీనం చేసుకున్న ప్రాంతాల్లో భూతల దాడులు జరుగుతున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. గాజాలో సెక్యూరిటీ జోన్ విస్తరించటంతోపాటు ఉత్తర, దక్షిణ గాజా మధ్య పాక్షిక బఫర్ జోన్ ఏర్పాటుకు వీలుగా మధ్య, దక్షిణ గాజాపట్టీ లో భూతల దాడులు ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. నెట్ జరిమ్ కారిడార్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. బుధవారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మరో 70మంది మృతి చెందారు. వారిలో 50మంది ఉత్తర, మధ్య గాజాలో మిగితా 20 మంది దక్షిణ గాజాలోని రఫా, ఖాన్యూనిస్ నగరాల్లో చనిపోయినట్లు గాజా ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఈ దాడులపై హమాస్ తీవ్రంగా మండిపడింది. తాజా దాడులను ప్రమాదకర ఉల్లంఘనగా పేర్కొంది. జనవరిలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి తాము ఇప్పటికీ కట్టుబడి ఉన్నట్లు హమాస్ పేర్కొంది. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక మంగళవారం ఐడీఎఫ్ భారీ స్థాయిలో నిర్వహించిన వైమానిక దాడుల్లో400 మందికిపైగా చనిపోయారు. వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. ఈ దాడులతో ఇజ్రాయెల్–హమాస్ మధ్య 2నెలలుగా కొనసాగిన కాల్పుల విరమణఒప్పందానికి కాలం చెల్లినట్లయింది. మిగతాబందీల విడుదలకు హమాస్ నిరాకరించటమే కాకుండా మధ్యవర్తుల ప్రతిపాదనలను తిరస్కరించినందుకు గాజాపై తిరిగి దాడులు చేపట్టినట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడులపై హమాస్ తీవ్రంగా స్పందించింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఏకపక్షంగా ఉల్లంఘించారని ఆరోపించింది.

## ఎంఎఫ్ హుసేన్ పెయింటింగ్‌కు వేలంలో రూ.118కోట్లు!



ప్రముఖ భారతీయ చిత్రకారుడు ఎంఎఫ్ హుసేన్ గీసిన ఓ పెయింటింగ్ అరుదైన రికార్డు సృష్టించింది. ప్రముఖ వేలం సంస్థ క్రిస్టీ న్యూయార్క్ లో తాజాగా నిర్వహించిన వేలంలో హుస్సేన్ గీసిన 'అన్ టైటిల్డ్ (గ్రామ్ యాత్ర)' కళాఖండం 13.8మిలియన్ డాలర్ల (రూ.118 కోట్లు)కు అమ్ముడు పోయింది. దీంతో ఆధునిక భారత చరిత్రలో అత్యంత ఖరీదైన కళాకృతిగా ఇది రికార్డు సృష్టించింది. ప్రముఖ ఆర్టిస్ట్ అమృతా షెర్గిల్ 1937లో గీసిన 'ది స్టోరీ టెల్లర్' పెయింటింగ్‌ను 2023లో వేలం వేయగారూ.61.8కోట్ల ధర పలికింది. అత్యంత ఖరీదైన భారతీయ కళాకృతిగా ఇప్పటివరకు ఇదే కొనసాగగా.. తాజాగా ఎంఎఫ్ హుస్సేన్ పెయింటింగ్ దీని కంటే రెట్టింపు ధర పలకడం విశేషం. ఎంఎఫ్ హుస్సేన్ కుంచె నుంచి జాలువారిన 'గ్రామ్ యాత్ర' ఒకే కాన్వాస్లో 13 రకాల చిత్రాలతో రూపుదిద్దుకొంది. ఈ అద్భుత కళాఖండం కొత్త రికార్డు సృష్టించడంలో భాగస్వామ్యమైనందుకు సంతోషంగా ఉందని వేలం సంస్థ క్రిస్టీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# 'గోల్డ్ కార్డ్' కాస్తా 'ట్రంప్ కార్డ్'గా మారనుందా..?

**సూచన ప్రాయంగా వెల్లడించిన అధ్యక్షుడు ట్రంప్**

వాషింగ్టన్ : అమెరికాలో ఇమిగ్రేషన్ కోసం ప్రకటించిన 'గోల్డ్ కార్డ్' పేరు మారే అవకాశాలున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చారు. ఫాక్స్ న్యూస్ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. తనపేరుతో ఉంటే ఆ కార్డులు మరింత వేగంగా అమ్ముడుపోతాయన్నారు. ఈ సందర్భంగా యాంకర్ ఇన్ గ్రాహం మాట్లాడుతూ "ఈబీ–5 వీసాల పేరిట ఏళ్ల తరబడి మోసం జరుగుతోందని మీరు అన్నారు. కానీ, అవి ప్రాథమికంగా ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్ట్‌మెంట్ వీసాలు. ఇక 8,000 డాలర్లు చెల్లిస్తే.. ఇంగ్లీష్ రాకపోయినా.. ప్రత్యేక నైపుణ్యాలు లేకపోయినా గ్రీన్ కార్డ్ వేగంగా అందించే ప్రక్రియ ఉంది. ఇది చాలా పాపులర్. చాలా మంది ఈ మార్గంలో ఎదురు చూస్తున్నారు" అని చెబుతుండగా ట్రంప్ ఆమె మాటలకు అడ్డుతగిలారు. "నా దగ్గర అంతకంటే పాపులర్ది ఉంది" అని ట్రంప్ అన్నారు.

దీనికి యాంకర్ స్పందిస్తూ.. "మీరు మద్దతు ఇస్తున్న గోల్డెన్ వీసానా..?.. అది అమల్లోకి రావాలంటే కాంగ్రెస్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. 'అమెరికా ఫస్ట్' అంటారు కదా.. అమెరికా పౌరసత్వాన్ని ఎందుకు అమ్మకానికి పెట్టారు" అని ప్రశ్నించింది.

ట్రంప్ స్పందిస్తూ "దాని ధర 50 లక్షల డాలర్లు. దాంతో మీరు చాలా పొందొచ్చు. 10లక్షల కార్డులు విక్రయిస్తే..5ట్రిలియన్ డాలర్లు లభిస్తాయి. మనది అత్యంత విజయవంతమైన దేశం. మనం ఆ డబ్బుతో చైనా సహా ఇతరదేశాలకు ఉన్న బకాయిలను తీర్చేస్తాం. భవిష్యత్తులో ఉద్యోగ కల్పన కూడా సాధ్యమవుతుంది. ఇక ఈ కార్డును మా వాళ్లు ఏమని పిలవాలనుకుంటున్నారో తెలుసా..? అది వామపక్షాల వారిని పిచ్చెక్కిస్తుంది. దాని ట్రంప్కార్డ్ అని పిలవాలనుకుంటున్నారు.

గోల్డ్‌కార్డ్ కంటే ఆ పేరుతోనే బాగా అమ్ముడవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్డులను పొందిన వారు సరైన వ్యక్తులు కాదని భావిస్తే.. వారి డబ్బులు తిరిగిచ్చేసి దేశం నుంచి బయటకు పంపిస్తామని ట్రంప్ వివరించారు.

ట్రంప్ గత నెలలో తొలిసారి గోల్డ్‌కార్డ్‌ను ప్రకటించారు. 5 మిలియన్ డాలర్లు చెల్లించగలిగితే ఇదినేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకే దీనిని ప్రవేశపెట్టారు. వారు అమెరికాకు వచ్చి భారీగా డబ్బును ఖర్చుపెడితే స్థానికంగా ఉద్యోగాలు కూడా పెరుగుతాయని ట్రంప్ పేర్కొన్నారు.



# ప్రజా ప్రతినిధుల ప్రదర్శన

# అదుర్స్



## అడుగడుగునా కనిపించిన క్రీడా స్ఫూర్తి

## సాంస్కృతిక కార్యక్రమాలలోనూ తగ్గేదే లేదన్నతీరు

## ఆహ్లాదవాతావరణంలో ముగిసిన ఎమ్మెల్యే - ఎమ్మెల్సీల పోటీలు

**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల చివరి రోజు ఆసక్తి ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ కళా ప్రదర్శన చేసి అబ్బురపరిచారు. పలు సందర్భాల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నవ్వు ఆపుకోలేకపోయారు.చివరి రోజు సభ వాయిదా పడిన తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చాలా మంది ముందుగానే రిహార్సల్స్ కూడా చేసుకుని సీరియస్ గా తమ ప్రతిభను ప్రదర్శించారు. కళాభిమానిగా పేరున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు "దాన వీర శూర కర్ణ" సినిమాలోని సూపర్ హిట్ డైలాగ్ ను ఏకపాత్రాభియం ద్వారా చెప్పారు. జనసేన ఎమ్మెల్యేలు వేసిన పవన్ కల్యాణ్ పేరడీ స్కిట్ అందర్నీ ఆకట్టుకుంది. చంద్రబాబు, పవన్ తో పాటు అందరూ విపరీతంగా నవ్వారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**

రాజకీయంగా సైటైర్లు వేసుకుంటూ.. నాటకాలను ప్రదర్శించారు. ఆ తర్వాత ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఉమ్మడి రాష్ట్రం అసెంబ్లీ ఉన్నప్పుడు ఎంత వేడి..వాడి చర్చలు జరిగినా సభ్యుల మానసిక ఉల్లాసం కోసం ఇలాటి కార్యక్రమాలు నిర్వహించ్టేవారు. తర్వాత తగ్గిపోయాయి. వైసీపీ హయాంలో అసలు అసెంబ్లీలో ఘోరమైన ఘటనలు తప్ప.. సభ్యుల మధ్య సుహృద్భావం ఉండే పరిస్థితి కూడాకనిపించలేదు. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు దుర్యోధనుడి వేషధారణలో నటించి అదరగొట్టారు. 'ఏమంటివి..ఏమంటివి?' అంటూ దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. ఆయన డైలాగ్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా సభ్యులంతా చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. కేరింతలతో ప్రాంగణమంతా మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిల్చొని రఘురామకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, చంద్రబాబు పవన్, మంత్రి నారా లోకేశ్ చప్పట్లతో అభినందించారు.



**కబడ్డీ ఆడుతూ :** ప్రధానంగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి %కబడ్డీ ఆడుతూ తూలి కింద పడ్డారు. స్వల్ప గాయాలకు గురయ్యారు. ఏడు పదుల వయసులో ఉన్న ఆయన ఉత్సాహంగా కబడ్డీ ఆడారు కానీ.. గాయపడ్డారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సైతం కబడ్డీ ఆడుతూ జారిపడ్డారు. వెంటనే అక్కడ ఉన్న వైద్యులు ప్రధమ చికిత్స చేశారు. అనంతరం ఆసుపత్రికి తరలించారు. నాదెండ్ల మనోహర్ టీం మ్యాజిక్: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన చట్టసభల సభ్యుల క్రీడాపోటీల్లో రెండోరోజైన బుధవారం సభ్యులు రెట్టించిన ఉత్సాహంతో పోటీపడ్డారు. క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో చివరి 2 ఓవర్లల్లో కేవలం 8 పరుగుల లక్ష్యంతో సత్యకుమార్ టీమ్కు దాదాపు విజయం ఖాయమనుకున్న సమయంలో నాదెండ్ల మనోహర్ టీం మ్యాజిక్ చేసింది. కట్టుదిట్టమైన బౌలింగ్, అద్భుత ఫీల్డింగ్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. 7 పరుగుల తేడాతో విజయం సాధించారు. మంత్రి మనోహర్ కీపర్గా రెండ్టు స్టంప్ అవుట్లతోపాటు మరోక్యాచ్ పట్టి విజయంలో కీలకంగా వ్యవహరించారు. బౌండరీ లైన్ వద్ద ఎమ్మెల్యే శ్రీధర్ రెండు క్యాచ్లు పట్టడంతో మనోహర్ టీం విజయతీరాలకు చేరింది.

**దుమ్మురేపిన ప్రజాప్రతినిధులు –** అనుభవంలోనే కాదు ఆటలోనూ మార్గదర్శకం ( %80 ఏళ్ల వయసులోనూ పరుగు: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతోపాటు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కామెంటరీ చేస్తూ నవ్వులు పూయించారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల బృందంతో ఆడిన మ్యాచ్లో శాసనసభ్యుల టీం విజయం సాధించింది. 60 ప్లస్ విభాగంలో నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెంలో 80 ఏళ్ల వయసులోనూ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాల్గొనడమే కాకుండా లక్ష్యాన్ని చేరుకుని ఆశ్చర్యపరిచారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు పరుగుపందెంలో పాల్గొన్నారు. ఈ పోటీలో జీవీ రామాంజనేయులు ప్రథమ స్థానం, గద్దె రామ్మోహన్ ద్వితీయ స్థానం సాధించారు. 50 ప్లస్ విభాగంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ప్రథమ స్థానంలో నిలిచారు. ఇతర వయస్సు విభాగాల్లో అరవ శ్రీధర్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విజేతలుగా నిలిచారు.

**అదరగొట్టిన మహిళా ప్రతినిధులు:** షాట్ పుట్ మహిళా విభాగంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లె సింధూరరెడ్డి తొలిస్థానంలో నిలవగా, అతిస్వల్ప తేడాతో రెడ్డప్పగారి మాధవిరెడ్డి రెండో స్థానంలో, వంగలపూడి అనిత మూడో స్థానంలో నిలిచారు. మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, సవిత, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, తోయక జగదీశ్వరి, పద్మశ్రీ మెరుగైన ప్రదర్శన కనబరిచారు. పురుషుల షాట్ పుట్ 60ప్లస్ విభాగంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు ప్రథమస్థానంలో నిలిచారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, మాలకొండయ్య యాదవ్ రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. 50 ప్లస్ విభాగంలో సుందరపు విజయకుమార్ మొదటిస్థానం ఆదిరెడ్డివాసు, వంశీకృష్ణ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు బాల్త్రో చేస్తున్న సమయంలో అందరూ 'త్రిబుల్ఆర్' అంటూ నినాదాలు చేశారు. ఆయన 6.9 మీటర్లు బాల్ విసిరారు. ప్రోత్సహిస్తూ క్రీడాస్ఫూర్తి: మ్యూజికల్ ఛైర్స్ పోటీల్లో మహిళా ప్రజాప్రతినిధులు ఉత్సాహం కనబరిచారు. ప్రతి రౌండ్లోనూ నిష్క్రమించిన వారు తర్వాత కొనసాగుతున్న వారిని ప్రోత్సహిస్తూ క్రీడాస్ఫూర్తి చాటారు. ఈ పోటీలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి విజేతగా నిలిచారు. మంత్రి సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తర్వాతి స్థానాల్లో నిలిచారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

ఇప్పుడు మళ్లీ సభ్యులు చర్చలు మాత్రమే కాకుండా.. మానసిక ఆనందం కోసం.. ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొని తమ ప్రతిభా ప్రదర్శన చేశారు. అసెంబ్లీకి హాజరు కాకుండా.. వచ్చినట్లుగా సంతకం చేసి సైలెంట్ గా వెళ్లిపోయిన వైసీపీ ఎమ్మెల్యేలు..కూటమి ఎమ్మెల్యేలు ఆనందాన్ని కూడా కోల్పోయారు.అసెంబ్లీకి వెళ్లకపోయినా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొన్నా జగన్ అంగీకరించరు.



### క్రికెట్ ఆడుతూ..

క్రికెట్ ఆడుతూ సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్( %ఎఅయిఖఎ ఖబమ్ఖితీ%) తీవ్రంగా గాయపడ్డారు. క్రికెట్ మ్యాచ్ లో ఫీల్డింగ్ చేస్తూ కింద పడిపోవడంతో ఆయన ముఖానికి గాయాలయ్యాయి. వెంటనే వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. కుట్లు వేయవలసి ఉండడంతో ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి సైతం క్రికెట్ ఆడుతూ గాయపడ్డారు. కిందకు పడడంతో ఆయనకు స్వల్ప గాయాలు అయ్యాయి. అయితే తమ వయస్సు, స్థాయి మరిచి ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు క్రీడా పోటీల్లో పాల్గొనడం మాత్రం గమనార్హం. అయితే సీనియర్ ఎమ్మెల్యేలు వరుస పెట్టి గాయాలు పాలు కావడం.. ఈ వయసులో ఈ పోటీ లేనిది రా బాబు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఆటల్లో దిగి గాయాలకు గురికావడంపై సోషల్ మీడియా వేదికగా రకరకాల కామెంట్స్ వస్తున్నాయి.













సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
శుక్రవారం
21 మార్చి 2025



# సూర్య సినిమా

## 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది'



మెగాస్టార్ కీర్తి కిరీటంలో మరో కలికి తురాయి చేరింది. యుకె పార్లమెంట్‌లో హౌస్ ఆఫ్ కామన్స్‌లోని కొందరు పార్లమెంట్ సభ్యులు,మంత్రులు, అండర్ సెక్రటరీలు, దౌత్యవేత్తలు మెగాస్టార్ చిరంజీవిని సత్కరించారు. అదే సమ యంలో, ఆయనకు బ్రిడ్జి ఇండియా అనే ప్రఖ్యాత యూకేకి చెందిన సంస్థ నుంచి సాంస్కృతిక నాయకత్వం వహిస్తూ ఆయన చేసిన ప్రజాసేవకుగానూ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. బ్రిడ్జి ఇండియా సంస్థ ఒక వ్యక్తికి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. అలాంటి అరుదైన సందర్భంలో చిరంజీవి కి ఆ అవార్డు రావడం నిజంగా ఎంతో ప్రత్యేకమే  కాదు.. అసాధారణ గౌరవం కూడా. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ... "హౌస్ ఆఫ్ కామన్స్ – యుకె పార్లమెంట్‌లోని కొందరు పార్లమెంట్ సభ్యులు,  మంత్రులు, అండర్ సెక్రటరీలు, దౌత్యవేత్తల చే గౌరవించబడటం గౌరవంగా భావిస్తు న్నాను. నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. ఈ క్రమంలో సభ్యులు నాపై గౌరవ భావాన్ని చూపిస్తూ మాట్లాడిన మాటలకు నేను ధన్యుడిని. బ్రిడ్జి ఇండియా బృందం నుండి జీవిత సాఫల్య పురస్కారం అందుకోవ టం నన్నెంతగానో ఉత్సాహపరిచింది" అంటూ చిరంజీవి తనకు దక్కిన ప్రత్యేక గుర్తింపు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గౌరవం తనను ఉత్సాహంగా పనిచేయడానికి ప్రేరేపిస్తుందని చెబుతూ మెగాస్టార్ చిరంజీవి ఇలా పేర్కొన్నారు. "మాటలు సరిపోవు. అద్భుతమైన ప్రేమాభిమానాలను చూపించే అభిమానులు, రక్త దాతలు , నా సినీ కుటుంబం, శ్రేయోభిలాషులు, స్నేహితులు, నా కుటుంబ సభ్యులు అందరూ నా ప్రయాణంలో ఎంతగానో సహకరించిన వారు, నేను మానవతా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంతో పని చేయడానికి ప్రేరేపిస్తుంది. నాపై మీ కున్న ప్రేమ, అభిమానాన్ని చూపిస్తూ అందరూ ఎన్నో అభినందన సందేశాల ను పంపారు. వారందరికీ ప్రేమతో  ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను" అన్నారు.

## రేవంత్‌రెడ్డి సర్కార్‌కి నిర్మాతల మండలి కృతజ్ఞతలు

గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ పేరుతో చలనచిత్ర అవార్డులను ఇవ్వనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. త్వరలోనే పెద్ద ఎత్తున ఈవెంట్‌ని నిర్వహించి అవార్డులు ప్రదానం చేయాలని ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్ర విభజనకు ముందు నంది అవార్డుల పేరుతో ప్రభుత్వం అవార్డులు ఇచ్చేది. విభజన తర్వాత



ఆ అవార్డులకు బ్రేక్ పడింది. దీంతో రేవంత్ రెడ్డి సర్కార్ అవార్డులను పునరుద్ధరించాలని నిర్ణయించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సినీ పరిశ్రమ కృతజ్ఞతలు తెలుపుతోంది. తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి కూడా కృతజ్ఞతలు తెలిపింది. '2024 సంవత్సరానికి గాను ఉత్తమ చలన చిత్రాలకు, ఉత్తమ కళాకారులు మరియు సాంకేతిక నిపుణులకు తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖులు మరియు గొప్ప వ్యక్తులైన ఎన్టీఆర్, పైడి జైరాజ్, బి.ఎన్. రెడ్డి, నాగి రెడ్డి మరియు చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్ల మీద "గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్" (GTFA) ను ప్రదానం చేస్తున్నందుకు  గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గౌరవనీయులైన సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మరియు తెలంగాణ FDC చైర్మన్ దిల్ రాజుకి తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఇందుమూలంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం చలనచిత్ర అవార్డులను పునరుద్ధరించడం పట్ల తెలుగు చలనచిత్ర పరిశ్రమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఇది తెలంగాణలో చలనచిత్ర నిర్మాణాన్ని మరింతగా ప్రోత్సహిస్తుంది అని తెలియజేస్తోంది." అంటూ నిర్మాతల మండలి ప్రెస్ నోట్‌ని విడుదల చేసింది.

## మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ కు విజయ్ దేవరకొండ



ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరిగే మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ యొక్క వార్షిక ఏకత్వ దినోత్సవ వేడుక 2025 ఈ ఏడాది విజయ్ దేవరకొండ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని మరింత ప్రత్యే కంగా జరిగింది. సురారంలోని మల్లారెడ్డి క్రికెట్ గ్రౌండ్‌లో ఈ వేడుక మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకకు సిహెచ్ మల్లారెడ్డి, మల్లారెడ్డి యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛైర్మన్, డా. భద్రారెడ్డి, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ ఛైర్మన్, డా. సిహెచ్ ప్రీతి రెడ్డి, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్మన్, స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నితిన్, స్టార్ హీరో తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ దేవర కొండ మాట్లాడుతూ.. మల్లారెడ్డి ఎప్పటికప్పుడు చెబుతుంటారు పాలు, పూలు అమ్మి ఈ స్థాయికి వచ్చానని, దేశం గర్వించదగిన మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, కానీ అందులో అంతకన్నా ఆయనకు విద్యార్థుల ప్రేమ ఎంతో విశేషమైనదని అన్నారు. "మనకు నచ్చిన పనిని చేస్తే మనం నిజంగా సంతోషంగా ఉంటాము. అందుకే సినిమాల షూటింగ్ సమయంలో సంతోషంగా ఉంటాను, సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇంకా ఆనందంగా ఉంటాను" అని విజయ్ దేవరకొండ అన్నారు.

## డిఫరెంట్ క్రైమ్ కామెడీ "తాగితే తందానా"

త్రిగుణ్, సప్తగిరి కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "తాగితే తందానా". ఈ చిత్రాన్ని బీరం సుధాకర రెడ్డి నిర్మిస్తున్నారు. శ్రీనాథ్ బాదినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో సిమ్రాన్ గుప్తా హీరోయిన్.రియా అనే అమ్మాయి ఇంకో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇటీవలే సెన్సార్ నుంచి యూఏ సర్టిఫికెట్ పొందిన "తాగితే తందానా" సినిమా ఏప్రిల్ లో  థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మద్యం సేవించిన ఎవరైనా కామ్ గా పడుకోవాలని, తాగినప్పుడు బ్రెయిన్ షార్ప్ గా పనిచేస్తుందని అతిగా ఆలోచిస్తే లేనిపోని ఇబ్బందుల్లో పడతారనే విషయాన్ని "తాగితే తందానా" సినిమాలో ఫన్నీగా చూపించామని, అందుకే సినిమాకు డోంట్ డ్రింక్ అండ్ థింక్ అనే ట్యాగ్ లైన్ యాడ్ చేశామని మేకర్స్ చెబుతున్నారు. క్రైమ్ కామెడీ జానర్ లో రూపొందిన  ఈ సినిమా టీజర్, ట్రైలర్ త్వరలో రిలీజ్ చేయబోతున్నారు. త్వరలోనే "తాగితే తందానా" సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు.





## రాజమండ్రిలో రామ్ పోతినేని

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను నిర్మిస్తోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్



నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. అందుకని #RA PO 22ను వర్కింగ్ టైటిల్‌గా వ్యవహరిస్తున్నారు. రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ ముగించుకుని చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది. రాజమండ్రిలో 34 రోజుల పాటు నాన్ స్టాప్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేసింది RAPO22 యూనిట్. ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు ఒక యాక్షన్ సీక్వెన్స్, ఇంకా ఇంపార్టెంట్ టాకీ సీన్స్ షూటింగ్ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అంద మైన లోకేషన్లను అంతే అందంగా క్యాప్చర్ చేశామని చిత్ర బృందం చెబుతోంది. రాజమండ్రిలో జరిగిన చిత్రీకరణలో హీరో రామ్ పోతి నేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సహా రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితర తారాగణం మీద సినిమా చిత్రీకరించారు. మార్చి 28వ తేదీ నుంచి హైదరాబాద్ షెడ్యూల్ మొదలవుతుందని నిర్మాతలు తెలిపారు.

## 'మార్కో' దర్శకుడు హనీఫ్ అదేనితో దిల్ రాజు ప్రొడక్షన్స్

టాలీవుడ్‌లో నిర్మాతగా దిల్‌రాజుకి ఉన్న బ్రాండ్ అందరికీ తెలిసిందే. దిల్‌రాజు ప్రొడక్షన్స్ నుంచి ఓ సినిమా వస్తుందంటే క్వాలిటీ విషయంలో, కంటెంట్ విషయంలో అందరిలోనూ భారీ స్థాయిలో అంచనాలుంటాయి. అలాంటి దిల్ రాజు బ్యానర్



నుంచి ఓ క్రేజీ పాన్ ఇండియన్ చిత్రం రాబోతోంది. ఈ చిత్రానికి హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'మార్కో'తో దర్శకుడు హనీఫ్ అదేని పేరు బాగానే ట్రెండ్ అయింది. అలాంటి ఓ క్రేజీ డైరెక్టర్‌తో దిల్ రాజు ప్రొడక్షన్స్ ఓ సినిమాను చేయబోతోంది. శిరీష్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ప్రస్తుతం ఇంకా ఈ ప్రాజెక్ట్ టైటిల్ ఖరారు కాలేదు. ఈ మూవీని హ బడ్జెట్‌తో పాన్ ఇండియా మల్టీస్టారర్‌గా తెరకెక్కిస్తున్నారు. మార్కోతో హనీఫ్ తనలోని మాస్, వయలెన్స్, యాక్షన్ యాంగిల్‌ను చూపించారు. ఇక ఇప్పుడు ఈయన తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇక ఈ ప్రకటనతో తెలుగు ప్రేక్షకుల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.

## 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' రొమాంటిక్ మెలోడీ

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. మేకర్స్ థర్డ్ సింగిల్ మొదటిటి చినుకు సాంగ్ రిలీజ్ చేశారు. రథన్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ మెలోడీ అద్భుతమైన గ్రామీణ నేపథ్యంలో తొలి ప్రేమలోని అమాయకత్వం మ్యాజిక్ అం దంగా చిత్రీకరిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. సిద్ శ్రీరామ్ తన మెస్మరైజింగ్ వోకల్స్ తో ట్రాక్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు.



## HIT ది థర్డ్ కేస్ ఫస్ట్ సింగిల్

HIT ది థర్డ్ కేస్' మేకర్స్ ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ రిలీజ్‌ని అనౌన్స్ చేయడంతో ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ మార్చి 24న విడుదల కానుంది. ఈ రొమాంటిక్ ట్రాక్ నాని, శ్రీనిధి శెట్టి మధ్య బ్యూటీఫుల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. ఇది అభిమానులకు సినిమా ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్ నెరేటివ్ కి రిఫ్రెషింగ్‌ని అందిస్తుంది  ఫస్ట్ సింగిల్ బ్యూటీఫుల్ మోలోడిగా ఉంటుందని హామీ ఇస్తుంది, మిక్కీ జె మేయర్ కంపోజిషన్ పాత్రల అందంగా క్యాప్చర్ చేయనుంది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం అత్యంత విజయవంతమైన HIT ఫ్రాంచైజీలో మూడవ భాగం, టీజర్, పోస్టర్‌లు సినిమాపై భారీ బజ్‌ని క్రియేట్ చేశాయి. సాను జాన్ వర్గీస్ డీవోపీగా పని చేస్తుండగా, కార్తీక శ్రీనివాస్ ఆర్. ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.

## దైవ పుత్రుడే అన్యాయం చేస్తే... రక్తికట్టిస్తున్న థ్రిల్లర్

ఎవరి ఊహకు అందని చాలా అర్థం దాగి ఉన్న లైన్‌తో %ూ%2: ఎంపురాన్ ట్రైలర్ ఉంది. "దైవ పుత్రుడే అన్యాయం చేస్తున్నప్పుడు సైతాన్‌ని కాకుండా ఎవరిని సాయం అడగగలం! " ఈ ఒక్క లైన్ తో థ్రిల్లర్ స్టోరి రక్తి కట్టిస్తోంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన లూసీఫర్ సీక్వెల్ వస్తోంది అంటే ఆమాత్రం బిల్డప్ ఉండాలి. లూసీఫర్ బ్లాక్ బస్టర్ విజయం సాధించాక నాలుగేళ్లుగా ఈ సినిమాకి సీక్వెల్ తెరకెక్కించేందుకు దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ చాలా చెమటోడ్చారు. అతడు ఈ చిత్రంలో ఒక కీలక పాత్రను పోషించడమే గాక, దర్శకుడిగా 24 శాఖల్ని సమన్వయం చేస్తూ చాలా హార్డ్ వర్క్ చేసారని తాజాగా రిలీజైన ట్రైలర్ చెబుతోంది. ట్రైలర్ నాలుగు నిమిషాల నిడివితో ఆద్యంతం రక్తి కట్టించింది. హిందీ, తమిళం, తెలుగు, కన్నడ ట్రైలర్‌ను విడుదల చేయగా, మలయాళ ట్రైలర్ ఇంకా విడుదల కాలేదు. ఎంపురాన్ 2కి మోహన్ లాల్ -పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన సన్నివేశాలు యూనిక్‌నెస్ తో రక్తి కట్టించాయి. ట్రైలర్ ఆద్యంతం అధికారం, దురాశ, ద్రోహం, ప్రతీకారంతో ఆధిపత్యం చెలాయించే ఎంపురాన్ ప్రపంచాన్ని మనకు పరిచయం చేస్తుంది. మోహన్‌లాల్ రక్షకుడైన స్టీఫెన్ నేదుంపల్లిగా ఎదిగే క్రమాన్ని ఈ ట్రైలర్ లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఎంపురాన్ ట్రైలర్ పికె రాందాస్ వాయిస్ ఓవర్‌తో ఇంట్రెస్టింగ్ నోట్ తో ప్రారంభమైంది. తన పిల్లలు తన వారసులు కాదని, తనను అనుసరించే వారు తన పిల్లలనే పంచ్ లైన్ ఆకట్టుకుంటుంది. ఆ తర్వాత జతిన్ రాందాస్‌గా టోవినో థామస్‌ను పరిచయం చేసారు. మంజు వారియర్ ప్రియా రాందాస్ తన కుమార్తె తన జీవితంలో ఏకైక ఆశ అంటూ ఎమోషన్ ని రగిలించిన సీన్ రక్తి కట్టిస్తోంది. ట్రైలర్ వీక్షించే కొద్దీ యాక్షన్ మోడ్‌లో రక్తి కట్టించింది. డ్రగ్ మాఫియా.. జిహాదీ గ్రూపులు %ఖ-ూ% (ఖురేష్ అబ్ రామ్) రంగ ప్రవేశంతో ప్రచార చిత్రం మరింత వేడెక్కింది.



## 'జాక్-కొంచెం క్రాక్'లో నవ్విస్తూనే బాధ్యతతో ఉండే పాత్రలో కనిపిస్తాను - సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'జాక్ – కొంచెం క్రాక్'. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ చిత్రం నుంచి



కిస్ అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "మూవీకి 'జాక్ – కొంచెం క్రాక్' అనే టైటిల్ పెట్టటానికి కారణం.. రైమింగ్ తో పాటు హీరో క్యారక్టరైజేషన్. సినిమా చూస్తే అర్థమవుతుంది. ప్రతి మనిషి లైఫ్ లో ఓ గోల్ ఉంటుంది. అయితే ఏ పని చేస్తున్నామనే దాంతో పాటు ఆ పనిని మనం ఎలా చేస్తున్నామనేది కూడా చాలా ఇంపార్టెంట్. ఓ పనిని ఇలానే ఎందుకు చేయాలి.. మరోలా నేను చేస్తానని కొందరు అంటుంటారు. అలాంటి వాడిని చూస్తే మనం క్రాక్ అంటుంటాం. అందుకనే ఈ టైటిల్ పెట్టాం. హీరో క్యారెక్టరైజేషన్ గురించి భాస్కర్ గారు చెప్పగానే నచ్చి సినిమా చేయటానికి ఒప్పుకున్నాను.  నేను కూడా రైటర్‌ని కాబట్టి కొన్ని ఇన్‌పుట్స్ ఇచ్చాను.. దాన్ని భాస్కర్‌గారు ఆయన కథకు అనుగుణంగా డెవలప్ చేశారు. ప్రేక్షకులను నవ్విస్తూనే రెస్పాన్సిబుల్‌తో ఉండే పాత్రలో కనిపిస్తాను. ఏప్రిల్ 10న మూవీ రిలీజ్ అవుతుంది" అన్నారు.

## 'శారీ' చూశాక అమ్మాయిలు సోషల్ మీడియా పట్ల జాగ్రత్త పడతారు

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా 'శారీ'.  ఈ చిత్రంలో సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు గిరి కృష్ణ కమల్ రూపొందించారు. ఆర్జీవీ, ఆర్వీ ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్ వర్మ నిర్మించారు. 'శారీ' సినిమా ఏప్రిల్ 4న తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది.  హైదరాబాద్‌లో 'శారీ' సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ – మనం ఎవరితోనైనా డైరెక్ట్‌గా మాట్లాడినప్పుడు పెద్దగా వారితో కనెక్ట్ కాము. కానీ వాట్సాప్ లాంటి సోషల్ మీడియా యాప్స్ ద్వారా మాట్లాడుకున్నప్పుడు మనం వారిని నేరుగా చూడటం లేదు గనుక త్వరగా వారితో కలిసిపోతాం. మన వ్యక్తిగతమైన విషయాలు కూడా చెప్పేస్తుంటాం. ఒక్కసారి ఎదుటివారికి దగ్గరయ్యాక భయం వల్లో సైకలాజికల్ ఫీలింగ్ వల్లో మరింతగా అటాచ్ అవుతాం. ఇలా పర్సనల్ విషయాలు షేర్ చేసుకోవడం వల్ల ఆ తర్వాత చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిఉంటుంది. 'శారీ' సినిమా నేపథ్యమిదే. ప్రాథమికంగా చూస్తే ఇది చాలా సీరియస్ సబ్జెక్ట్. నేను ఈ చిత్రానికి మూల కథ రాశాను. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆరాధ్య చీరకట్టులో చేసిన ఒక రీల్ చూసి ఆమెను కాస్ట్ చేశాం. ఆమె చేసిన పర్ ఫార్మెన్స్ సూపర్బ్ గా అనిపించింది. సత్య ట్రైన్డ్ యాక్టర్. తను బాగా నటించాడు. 'శారీ' సినిమాలో మెసేజ్ ఉంటుందని చెప్పను గానీ ఈ సినిమా చూశాక అమ్మాయిలు జాగ్రత్తపడతారు. రాజకీయాలు, సినిమాలు వేరు. ఏపీలో మా 'శారీ' సినిమాకు థియేటర్స్ దొరకవు అనుకోవడం లేదు. ఏదైనా చట్ట ప్రకారమే జరుగుతుంది.



## శ్రీ విష్ణు, కార్తీక్ రాజు కాంబో

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ఈ వేసవిలో తన మోస్ట్ ఎవైటెడ్ మూవీ చసింగిల్ తో ప్రేక్షకులను అలరించబోతున్నాడు. నిను వీడని నీడను నేనే మూవీ ఫేమ్ కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ అధికారికంగా ప్రకటించినట్లుగా సింగిల్ మే 9న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి రానుంది. రిలీజ్ పోస్టర్ మూవీ హ్యూమర్ నేచర్ ని సూచిస్తుంది, శ్రీ విష్ణు పాత్రను పగటిపూట  కేర్ ఫ్రీ ఫ్రెండ్ గా,  నైట్ రొమాంటిక్ పర్సన్ రెండు డిఫరెంట్ వేరియేషన్స్‌లో ప్రజెంట్ చేస్తోంది. శ్రీ విష్ణు సరసన కేతిక శర్మ, ఇవాన హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం యూత్, ఫ్యామిలీ ఆడియన్స్ అలరించే వినోదాత్మక చిత్రంగా వుండబోతోందని హామీ ఇస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్. వేల్‌రాజ్, సంగీతం విశాల్ చంద్ర శేఖర్.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044